అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
సోమవారం 27 మార్చి 2023





కదం తొక్కిన ఎర్రసైన్యం..

- దారి పొడవునా రేపరెపలాడిన ఎర్రజెండాలు
- వందలాది వాహనాలతో కవాత్
- ఎరుపెక్కిన మిర్యాలగూడ













నవతెలంగాణ -మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వ మతోన్మాదం, కార్పొరేట్లకు వ్యతిరేకంగా చేపట్టిన జన చైతన్య యాత్ర ఆదివారం సాయంత్రం మిర్యాలగూడకు చేరుకుంది. సూర్యాపేట జిల్లా నుండి నల్గొండ జిల్లాకు ఆదివారం సాయంత్రం వచ్చింది. జిల్లా సరిహద్దు అయిన మిర్యాలగూడ మండలం ఆలగడప టోల్గేట్ వద్ద కమ్యూనిస్టు కార్యకర్తలు వందలాది వాహనాలతో యాత్రకు స్వాగతం పలికారు. అక్కడినుండి ఆలగడప, అవంతిపురం, బాధలపురం, రాంనగర్ బంధం, ఈదులగూడెం, హౌసింగ్ బోర్డు రాజీ చౌక్ మీదుగా ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వరకు వాహనాలతో కవాత్ నిర్వహించారు. సుమారు పది కిలోమీటర్ల వరకు వందలాది బైకులతో కార్యకర్తలు ఎర్ర చొక్కాలు ధరించి ఎర్రజెండాలతో ప్రదర్శన చేశారు. యాత్ర జరిగినంత సేపు ప్రజలందరూ రోడ్డుపైకి వచ్చి ప్రదర్శనను తిలకించారు. సుమారు 2000 పైగా ద్విచక్ర వాహనాలతో కవాతు నిర్వహించడంతో మిర్యాలగూడ ఎరుపెక్కింది. గ్రామాల కూడల్లో పట్టణంలోని ప్రధాన కూడల్లో ఎర్రని తోరణాలు బ్యానర్లు ఫ్లెక్సీలతో అలంకరించారు. ఎర్రసైన్యంతో మిర్యాలగూడ ఎరుపెక్కి మరోసారి కమ్యూనిస్టు సత్తా చాటింది. స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ యాత్రకు సీపీఐ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఎంసీపీఐ నాయకులు వస్కుల మట్టయ్య సంఘీభావం తెలిపారు. ఈ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అఖిలభారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్, యాత్ర నాయకులు పోతినేని సుదర్శన్ మల్లు లక్ష్మి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రసంగాలు కార్యకర్తల్లో ఉత్సవం నింపాయి. రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ,సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్ ,డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పోలబోయిన వరలక్ష్మి, ఆయూబ్, పరశురాములు చౌగాని సీతారాములు, తిరుపతి రామ్మూర్తి, కోటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.







ఉపవాసం ఉండి యాత్రకు ముస్లిం మహిళల మద్దతు

పవిత్ర రంజాన్ మాసం కొనసాగుతున్న తరుణంలో ముస్లిం మహిళలు ఉపవాసాలు ఉండి జనచైతన్య యాత్రకు మద్దతు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనలు ఇంట్లో పనులను వదులుకొని ముస్లిం మహిళలు బురకాలు వేసుకొని పెద్ద ఎత్తున తరలివచ్చి యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈదులగూడెం నుండి రాజీవ్ మీదుగా మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద జరిగిన సభ వరకు ప్రదర్శనలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. సభ వద్ద సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి యాత్ర బృందం కు పూలమాలు వేసి స్వాగతం పలికారు. ఉపవాస దీక్ష విరమించే సమయం దగ్గర పడుతున్న పట్టించుకోకుండా సభలో కూర్చుని ప్రసంగాన్ని పూర్తిగా విన్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా పాలన సాగిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న యాత్రకు తమ మద్దతు పూర్తిగా ఉంటుందని సభా వేదికపై యాత్ర బృందానికి హామీ ఇచ్చారు.

దేశ ప్రజలకు మోడీ ఇచ్చిన... హామీలు అమలుకాలేదు



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినేని సుదర్శన్
- బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు తెలియజేసేందుకు జనచైతన్యయాత్రలు

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

- ప్రజలంతా చైతన్యవంతులై కేంద్ర ప్రభుత్వవిధానాలపై పోరాడాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి









నవతెలంగాణ-నేరేడుచర్ల

దేశ ప్రజలకు ప్రధాని మోడీ ఇచ్చిన ఏ ఒక్క హామీఅమలుకు నోచుకోలేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినేని సుదర్శన్ విమర్శించారు.ఆదివారం నేరేడుచర్ల పట్టణ చౌరస్తాలో జరిగిన జనచైతన్యయాత్ర బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నమ్మబలికి నేడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు.పేదలకు పూర్తిస్థాయిలో ఇండ్లు,స్థలాలు ఇస్తానన్న మాటను మరిచారన్నారు.2015 ఆగస్టున రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని వారిని నట్టేటా ముంచారన్నారు.దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా చేస్తూ మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు.దేశ ఆస్తులను అప్పనంగా అదాని,అంబానికి తెగ నమ్ముతున్నారన్నారు. దేశ ప్రజల మీద అధికధరలు,నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచుతూ, పన్నులు వేస్తూ, సామాన్యుడి నడ్డి విరుస్తున్నారన్నారు.దేశంలోని వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వాలను కూల్చివేస్తూ ప్రజాస్వామ్యాన్ని అబాసు పాలు చేస్తుందన్నారు.చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సిద్ధమని ఆనాడు ప్రకటించి నేడు పార్లమెంట్‌లో పూర్తి మెజారిటీ ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన పెట్టడం లేదన్నారు.



బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు తెలియజేసేందుకు జనచైతన్యయాత్రలు

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

బీజేపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేయడానికి జన చైతన్య యాత్రతో ప్రజల వద్దకు వస్తున్నట్టు తెలిపారు.135 కోట్ల ప్రజల భవిష్యత్‌ను నిర్ణయించే మోడీ అన్ని వర్గాల ప్రజలకు నష్టం చేసే చర్యలు తీసుకుంటున్నారని ప్రజాక్షేత్రంలో ఎండగట్టారు.ఏడాదికి రూ.45 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టే కేంద్రం, పేద ప్రజలపై ధరలపై ధరలు, పన్నులు వేయడం ఏంటని ప్రశ్నించారు. మోడీ పచ్చి రైతు వ్యతిరేకి అని, రైతులను వ్యవసాయం నుంచి తప్పించడానికి నల్లచట్టాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు.ఉత్తర భారతదేశంలోని రైతాంగం ఐక్యమై 13 నెలలపాటు కఠోర దీక్షలు చేయడం మూలంగా వాటిని వెనక్కు తీసుకున్న మోడీని నమ్మడానికి వీలులేదని ప్రజలకు గుర్తు చేశారు.550 రైతుసంఘాలు, 5 లక్షల మంది భారీ రైతాంగంతో ఏప్రిల్ 5న ఢిల్లీలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించి తీరుతామని స్పష్టం చేశారు.పెద్దనోట్లు రద్దు చేసిన మోడీ ఒక్క రూపాయి నల్లడబ్బులు బయటికి తేలేదని ఎద్దేవా చేశారు.ప్రతి కుటుంబానికి అకౌంట్‌లో రూ. 15 లక్షలు ఇస్తామని కథలు చెప్పి ప్రజలను మోసగించారన్నారు.కార్మిక చట్టాలను గౌరవించని ఈ మోడీకి అధికారంలో ఉండే అర్హత లేదన్నారు.కార్పొరేట్ వ్యవసాయాన్ని రంగంలోకి దింపాలని చూస్తున్న మోడీని సాగనంపాలని ప్రజలను కోరారు. పేదలకు ఇండ్లు,స్థలాలు ఇవ్వలేని దుర్మార్గుడు మోడీ అన్నారు.70 ఏండ్ల కాలంగా దేశ ప్రజలు కూడా పెట్టిన ఆస్తులను అప్పనంగా కారు చౌకగా అదాని,అంబానీ లాంటి కార్పొరేట్‌శక్తులకు కట్టబెట్టడం ఏంటని ప్రశ్నించారు.గ్యాస్ ధరను రూ.400 నుంచి రూ.1250కు పెంచిన ఆయన ఎరువులు, నిత్యావసరాల ధరలను అమాంతం పెంచి సామాన్యుడు బతకలేని స్థితికి నెట్టివేశారని మండిపడ్డారు.బరితెగించి ప్రజలపై పన్నులు వేస్తున్న వీరికి వారి పార్టీకి బుద్ధి చెప్పాలని హితవు పలికారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు రూ.65 లక్షల కోట్ల అప్పులు ఉంటే నేడు రూ.145 లక్షల కోట్లకు పెరగడం ఏంటని ప్రశ్నించారు.ఓవైపు అప్పులు పెరుగుతూ దేశ నికర సంపదను అప్పనంగా అమ్ముతూ దేశాన్ని లూటీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు ఇవేమీ అర్థం కాకుండా చేయడానికి మతోన్మాదాన్ని దేవుని ముందుకు తీసుకొస్తున్నారని విమర్శించారు.ఆదాని ఆస్తులు రూ.50 వేల కోట్ల నుండి రూ.11 లక్షల కోట్లకు పెరగడాన్ని దేశ ప్రజలు గమనించాలని కోరారు. ఇన్ని పాపాలు చేసిన మోడీని, బీజేపీని దేశం నుండి తరిమికొట్టాలని, ప్రజలను చైతన్యవంతం చేయడానికి యాత్రను జరుపుతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నుండి ప్రజాసంఘాల నుండి మంచి ఆదరణ లభిస్తుందని తెలిపారు.మునుగోడు ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్‌తో కలిసి పని చేయడానికి ప్రధాన కారణమైన బీజేపీని ఓడించడానికి అని స్పష్టం చేసిన ఆయన, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే నిలదీసి నిగ్గదీస్తామని స్పష్టం చేశారు.దేశంలో ఒకే పార్టీ, ఒకే భాష, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని విస్తరింపచేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్న బీజేపీని కట్టడి చేయడంలో ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంతో స్నేహబంధం ఎన్నికలు, ఎన్నికల పోరాటం అన్న చందంగా ఉంటుందని స్పష్టం చేసిన ఆయన, ప్రజా సమస్యల పట్ల వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని కుండబద్దలు కొట్టారు. సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కె.నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు విజ్జు కృష్ణన్, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను,బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి చిత్తలూరు సైదులు, కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి,పాతూరి శ్రీనివాస్ అనగంటి మీనయ్య,ఎడ్ల సైదులు, ఎస్కె.ఆఫీజ్ తదితరులు పాల్గొన్నారు.





ప్రజలంతా చైతన్యవంతులై కేంద్ర ప్రభుత్వవిధానాలపై పోరాడాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనచైతన్యయాత్రతో ప్రజలంతా చైతన్యవంతులై కేంద్ర ప్రభుత్వ విధానాల మీద సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.రానున్నకాలంలో కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక , నిరుద్యోగ , ప్రజాస్వామ్య లౌకికవాదులతో కలిసి పోరాటాలు నిర్వహించాలన్నారు. బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి చిత్తలూరి సైదులు మాట్లాడుతూ ప్రజా చైతన్య యాత్రకు హాజరై ప్రజా సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేసే ఎర్రజెండా పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు.ప్రజా సమస్యల్ని ఎజెండాగా ఉంచుకొని ప్రజలను చైతన్యం పరిచే యాత్రకు బాధ్యత వహించిన నాయకత్వాన్ని అభినందించారు.

జోరుగా సాగిన జన చైతన్యయాత్ర

పట్టణం నుండి బయలుదేరి మోటార్ సైకిల్ ర్యాలీ

అభివాదాలతో ఆకర్షణగా నిలిచిన జూలకంటి రంగారెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, మతోన్మాద విధానాలను ప్రజలకు తెలియజేసి చైతన్యపరిచేందుకు సీపీఐ(ఎం) చేపట్టిన జన చైతన్యయాత్ర ఆదివారం పట్టణం నుండి ప్రారంభమైంది.ఈ యాత్ర గరిడేపల్లి, నేరేడుచర్ల మీదుగా మిర్యాలగూడ బయల్దేరింది.పట్టణంలోని మేళ్లచెర్వు బైపాస్ రోడ్డు నుండి బయల్దేరిన యాత్రలో మోటార్ సైకిల్‌ర్యాలీ ప్రత్యేకంగా అలరించింది.సీపీఐ(ఎం) నాయకులు పార్టీ జెండాలతో మోటార్ సైకిళ్లపై బయల్దేరి ప్రధానవీధుల గుండా బయల్దేరి వెళ్లారు.సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి మోటార్ సైకిళ్లపై ప్రయాణిస్తూ నాయకులు, కార్యకర్తలలో ఉత్సాహం నింపారు.కాగా మిర్యాలగూడరోడ్డులో మోటార్ సైకిళ్ల ర్యాలీకి ప్రజలు భారీగా ఎదురొచ్చి అభివాదం చేశారు.కాగా బుల్లెట్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మోటార్ సైకిల్‌పై అభివాదం చేసిన తీరు ప్రత్యేకంగా ఆకట్టుకుంది.జన చైతన్య యాత్రకు ప్రజల నుండి భారీగా స్పందన ఉండడంతో ఎంత హుషారుగా ర్యాలీ కొనసాగింది.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పట్టణ కార్యదర్శి నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి ,దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శులు పోసనబోయిన హుస్సేన్, షేక్ యాకుబ్, బాలునాయక్, వట్టెపు సైదులు, సుందరమౌలేశ్వర్‌రెడ్డి, అనంతప్రకాష్, కౌన్సిలర్ త్రివేణి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, పాండునాయక్, యోనా, మురళి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, చిన్నం వీరమల్లు, వెంకటనారాయణ, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాగతం

- అడుగడుగునా జన నీరాజనం



నవతెలంగాణ-గరిడేపల్లి

రాష్ట్రంలో కొనసాగుతున్న జనచైతన్యయాత్ర 10వ రోజు మండలానికి మండలపరిధిలోని రానియిగూడెం వద్దకు చేరుకుంది.మండల పార్టీ శ్రేణులు మండలకార్యదర్శి షేక్ యాకుబ్ ఆధ్వర్యంలో కోలాటాలు, డప్పుల నడుమ పూలమాలలతో ఘనంగా ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రజలు నాయకులకు అడుగడుగునా నీరాజనం పలికారు.యాత్ర మండలంలో సుమారు 500 మంది ప్రతినిధులతో కొనసాగింది. యాత్ర మండలంలోని కీతవారిగూడెం, అప్పన్నపేట గ్రామాల నుండి మండల కేంద్రానికి చేరుకోగా అక్కడ నుండి పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటిరంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి బైక్‌ర్యాలీ నిర్వహించారు.బైక్‌ర్యాలీ మండలంలోని ఎల్బీనగర్ వరకు ఘనంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి కొలిపాక వంశీకృష్ణ, మండల నాయకులు తుమ్మల సైదయ్య, షేక్ వలీ, దోసపాటి భిక్షం, యానాలసోమయ్య, యానాలరాజేష్, అంబటిభిక్షం, మచ్చ వెంకటేశ్వర్లు, జుట్టుకొండ వెంకటేశ్వర్లు, బొల్లిపల్లి శ్రీనివాస్, దోసపాటి సుధాకర్, నందిపాటి నాగయ్య, వట్టికూటి అంజయ్య, యాదగిరి,ఎస్కె.జాని, వెంకన్న, సైదులు, అరవిందు, మట్టయ్య పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి సహాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణానికి చెందిన నడికుడి రవికుమార్ ఇటీవల అధిక రక్తపోటుతో బ్రెయిన్ డెడ్ వల్ల మృతి చెందాడు. రవికుమార్ స్నేహితులు ఆదివారం ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ.40 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని మిత్రులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీ.నరేష్, దయాకర్‌రెడ్డి, సీహెచ్.రామలింగయ్య, పీ.నరేష్, జీ.ప్రవీణ్, కరుణాకర్, సంతోష్ పాల్గొన్నారు.

గాంధీభవన్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-నకిరేకల్



రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వం రద్దు చేసినందుకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి ఆదివారం నకిరకల్ నియోజకవర్గం నుండి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు గాంధీభవన్‌కు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో సీనియర్ నాయకులు జఠంగి వెంకటనర్సయ్య, పన్నాల రాఘవరెడ్డి, రాచకొండ లింగయ్య, లింగాల వెంకన్న, ముక్కాముల శేఖర్‌యాదవ్, బడుగుల చంద్ర శేఖర్‌యాదవ్, గుండా జలంధర్‌రెడ్డి ఉన్నారు.

మిగిలింది మూడు రోజులే...

- కుప్పలుగా పేరుకుపోయిన బిల్లులు
- ఉద్యోగులకు తప్పని తిప్పలు..
- గడువు దాటిందంటే బిల్లుల ల్యాప్స్..
- మళ్లీ రివైజ్ అంటే ఇబ్బందులే..

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఒకటో తేదీన రావలసిన ఉద్యోగుల వేతనాలు, పింఛన్దారుల పింఛన్లు ఎప్పుడు వస్తాయో తెలియని అయోమయం ఓ పక్క నెలకొనగా.. ఇతర పెండింగ్ బిల్లుల కోసం నెలలు, సంవత్సరాలు ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడింది. వివాహాలు, వైద్య ఖర్చులు, పదవి విరమణ సొమ్ము, ఇండ్ల నిర్మాణాలు, పిల్లల చదువులు, పెళ్లిళ్ల కోసం తీసుకునే అడ్వాన్సులు, రుణాల సప్లిమెంటరీ బిల్లును ఎప్పటికప్పుడు క్లియర్ కాకపోవడంతో ఉద్యోగులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలా ఒకటేమిటి ఏ బిల్లు చేతికిందక ఉద్యోగులు, పింఛనుదారులు ఖజానా కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఉపాధ్యాయులు ఏకంగా ఆందోళన బాట పట్టారు. వీటిలో కొన్ని బిల్లులు ఏడాదికిపైగా పెండింగ్‌లో ఉండగా మరికొన్ని ఆరు నెలలకుపైగా పెండింగ్‌లో ఉన్నాయి.

టోకెన్లు తీసుకొని వడిగాపులు...

సాధారణంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు బిల్లులకు డ్రాయింగ్ అండ్ డిస్బర్సుమెంట్ అధికారులు (డీడీఓ) లు తయారుచేసి జిల్లా పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ (డీపీఏఓ)లకు పంపిస్తారు. ఆ వెంటనే బిల్లుకు సంబంధించిన టోకెన్ జనరేట్ అవుతుంది. అనంతరం కొద్ది రోజుల్లోనే ఆ బిల్లు సొమ్ము ఉద్యోగి బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. అయితే ఏదైనా బిల్లును క్లియర్ చేయాలంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన ఈ కుబేర్ పోర్టల్‌కు బిల్లును అప్లోడ్ చేసి ఆర్థికశాఖ అధికారులు ఓకే చేయాలి. అప్పుడే బిల్లులు క్లియర్ అవుతాయి. కానీ ఇప్పుడు అలా జరగటం లేదు. రాష్ట్ర ఖజానాలో సొమ్ము లేకపోవడంతో అధికారులు అనుమతించడం లేదనే ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి.

బిల్లులు ల్యాప్స్ అయ్యే ప్రమాదం...

బిల్లులకు ఎప్పటికప్పుడు మోక్షం లభించకపోవడంతో అవి ల్యాప్స్ అయ్యే ప్రమాదం నెలకొంది. ఏదైనా బిల్లును చేసి పంపిస్తే అదే ఆర్థిక సంవత్సరంలో దానిని క్లియర్ చేయాల్సి ఉంటుంది. కానీ కొన్ని బిల్లులు గత ఏప్రిల్ నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. ఇలాంటి బిల్లులు ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 లోపు క్లియర్ చేయాల్సి ఉంటుంది. అలా క్లియర్ చేయని పక్షంలో బిల్లులన్నీ ల్యాప్స్ అవుతాయి. వీటిని మళ్లీ రివైజ్ చేసి పంపాల్సి ఉంటుంది. ఇవి డీడీఓలకు భారం కానుంది. ముఖ్యంగా పీఆర్సీ, డీఏ బకాయిలు వంటి బిల్లులను తిరిగి తయారు చేయాల్సి ఉంటుంది. వీటికి ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో నిధుల కేటాయింపు ఉండడం వల్ల లాప్స్ అయ్యే ప్రమాదం ఉంది. అదే జీపీఎఫ్, జీఎల్ఐ వంటి బిల్లులకు ఆర్థిక శాఖచే రీవాల్యుయేట్ చేసుకోవచ్చు. వీటిని తిరిగి రివైజ్ చేయాల్సిన అవసరం ఉండదు. దీంతో అలాంటి బిల్లులను మరింత



కాలం పెండింగ్‌లో పెట్టే అవకాశాలు ఉంటాయని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. వీటిని త్వరగా క్లియర్ చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

మా దగ్గర ఏం లేదు...

జిల్లా ట్రెజరీ కార్యాలయంలో జిల్లాకు సంబంధించిన పెండింగ్ బిల్లుల వివరాలను సంబంధిత శాఖ అధికారులను అడగగా తమ దగ్గర ఏమీ లేదని, మేము చేయాల్సిన పనులన్నీ పూర్తి చేశామని, ప్రభుత్వమే బిల్లులను పాస్ చేయాల్సి ఉందని పేర్కొంటున్నారు. వాస్తవానికి జిల్లా పరిధిలో గల పెండింగ్ బిల్లుల వివరాలు అందుబాటులో ఉంటాయి. ఎన్ని బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి? ఎన్ని కోట్ల రూపాయలు కావలసి ఉంది? తదితర వివరాలన్నీ వారి వద్ద ఉన్నప్పటికీ వివరాలు ఇవ్వడానికి జిల్లా ట్రెజరీశాఖ అధికారులు వెనకడుగు వేస్తున్నారు. ఉద్యోగ సంఘాల నాయకులు వెళ్లినప్పటికీ ఇదే సమాధానం వస్తూ ఉండటం గమనార్హం.

నల్లగొండ ఎస్‌టీఓ పరిధిలో...

నల్లగొండ ఎస్‌టీఓ పరిధిలోని నల్లగొండ, తిప్పర్తి, కనగల్, నార్కెట్‌పల్లి, చిట్యాల తదితర మండలాలకు సంబంధించి దాదాపు 3,600కు పైనే బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి సుమారు 100 కోట్లకుపైనే నిధులు అవసరం ఉన్నట్లు ట్రెజరీ శాఖకు చెందిన ఓ అధికారి పేర్కొన్నారు. నల్లగొండ ఎస్‌టీఓ పరిధిలోనే 100 కోట్ల రూపాయలకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయంటే జిల్లావ్యాప్తంగా ఎన్ని కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

సమ్మెకు సిద్ధమవుతున్న ఉపాధ్యాయ సంఘాలు...

వచ్చే మూడు రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తుందని అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సప్లమెంటరీ బిల్లులు, విడుదల చేయలేదని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) ఆరోపించింది. బడ్జెట్ కేటాయింపులు ఉన్నప్పటికీ మూడు నెలలుగా ఎయిడెడ్ ఉపాధ్యాయుల వేతనాలు కూడా ఇవ్వడం లేదని తెలిపింది. ఈ బిల్లులను సకాలంలో విడుదల చేయకపోవడంతో యూఎస్పీసీ ఆధ్వర్యంలో గత 24వ తేదీన జిల్లా ట్రెజరీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. బిల్లులను విడుదల చేయని పక్షంలో ఈనెల 27వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఇదిలా ఉండగా పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట (టాప్రా) తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సమస్యలను పరిష్కరించాలని, మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఐదు మాసాలుగా పెండింగ్..


కొమ్రరాజు సైదులు (ఉపాధ్యాయుడు)



జీపీఎఫ్ ఐదు మాసాల నుండి పెండింగ్‌లో ఉంది. పొదుపు చేసుకున్న డబ్బులను అవసరాలకు తీసుకునే వెసులుబాటు లేకపోవడం బాధాకరం. ప్రభుత్వం ఐదు నెలలుగా బిల్లులను మంజూరు చేయకపోవడం వల్ల అవసరాలకు అప్పులు తీసుకువచ్చి వడ్డీలు కడుతున్నాను.

నేటి వరకు వేతనాలు అందలేదు..

చొక్కారపు లక్ష్మీనారాయణ (ఎయిడెడ్ ఉపాధ్యాయుడు)



ఎయిడెడ్ ఉపాధ్యాయులకు గత నవంబర్ నుండి నేటి వరకు వేతనాలు విడుదల కాలేదు. ఉద్యోగుల డీఏ ఏరియర్స్, ఇతర బిల్లులన్నీ గత ఏప్రిల్ మాసం నుండి నేటికీ మంజూరు కాకుండా పెండింగ్‌లోనే ఉన్నాయి. ట్రెజరీ కార్యాలయంలో బిల్లులు పాస్ అయిన ఈ-కుబేర్ సిస్టం ద్వారా ఫ్రీజింగ్ చేస్తున్నారు. టెక్నాలజీ పెరిగింది జీతాలు త్వరగా వస్తాయనుకుంటే ఏరోజు వస్తాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఈఎంఐలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నాం.

వైద్య ఖర్చులకోసం అప్పు చేశా...

వందిరి శ్యాంసుందర్ (రిటైర్డ్ ఉపాధ్యాయుడు)



వైద్య ఖర్చుల కోసం ఇతరుల వద్ద అప్పు చేశాను. మెడికల్ రీయంబర్స్మెంట్ సాంక్షన్ అయినాకూడా గత ఆరు నెలల నుండి ఈ-కుబేర్‌లోనే పెండింగ్‌లో ఉంది. అప్పు తీసుకున్న వారికి డబ్బులను సకాలంలో ఇవ్వలేకపోతున్నాను. రిటైర్డ్ అయిన మమ్ములను కూడా ఇబ్బంది పెట్టడం సరికాదు.

ప్రజ వ్యతిరేక విధానాలను ఎండగట్టడం కోసమే...


జన చైతన్య యాత్రలు

- నేడు నల్లగొండ, నకిరేకల్, చిట్యాలలో భారీ బహిరంగ సభలు
- మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ ప్రదర్శనలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలను చైతన్య పరచడం కోసమే జన చైతన్య యాత్రలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. నేడు జరగనున్న నల్లగొండ, నకరేకల్, చిట్యాల జనచైతన్య యాత్ర రూట్ మ్యాప్‌పై సీపీఐ(ఎం) శ్రేణులతో ఆదివారం ఆయన చర్చించారు. చైతన్య యాత్రలో నార్కట్‌పల్లి జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాల ర్యాలీ ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జనచైతన్య యాత్రలు దేశ ప్రజల రక్షణ కోసమేనని చెప్పారు. ఈ సందర్భంగా తుమ్మల వీరారెడ్డి నవతెలంగాణతో మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, పోకడలు చూస్తుంటే నియంతృత్వ పాలనను తలపిస్తుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో మాట్లాడే హక్కు లేనట్లుగా ఉందని ఆరోపించారు. నేడు కోర్టులను, చట్టాలను తమ చేతుల్లోకి తీసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ ఉన్మాదపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. దేశ సమైక్యత, సమగ్రత, లౌకిక తత్వాన్ని కాపాడాల్సిన కర్తవ్యం ప్రజల ముందు ఉన్నదని తెలిపారు. నేడు జరగనున్న జనచైతన్య యాత్రలో ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి, చెరుపల్లి సీతారాములు, నంద్యాల నరసింహారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాలో యాత్ర బహిరంగ సభ ఉంటుందన్నారు. 27 ఉదయం నల్లగొండలో, మధ్యాహ్నం ఒంటిగంటకు నకిరేకల్, సాయంత్రం 6 గంటలకు చిట్యాలలో ఈ మూడు బహిరంగ సభలు ఉంటాయని తెలిపారు. 29వ తేదీన ముగింపు హైదరాబాదులో ఇందిరాపార్క్ దగ్గర జరుగుతుందని చెప్పారు. రాబోయే కాలంలో బీజేపీకి వ్యతిరేకంగా కలిసి వచ్చే లౌకిక శక్తులు ప్రజాస్వానికి శక్తులు అందరూ కలిసి దేశ వ్యాప్తంగా బీజేపీని ఓడించాలనే నినాదంతో ముందుకు వెళ్లాలన్నారు. భారతదేశంలో మోడీ పరిపాలనలో కార్మికులు ఉద్యోగులు పేద ప్రజలు అట్లాగే దళితులు మైనార్టీలు మీద దాడులు జరుగుతున్నాయన్నారు. ప్రజాస్వామిక విలువను లౌకిక విధానాల వచ్చి మనువాద సిద్ధాంతాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. అందుకే బీజేపీ, ఆర్ఎస్ఎస్ రెండు కలిసి సమాంతర వ్యవస్థను అన్ని వ్యవస్థలో తీసుకొచ్చేటువంటి ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ఆదాని, అంబానీ కోట్లు సంపాదిస్తూ ఆసియా ఖండంలోనే కుబేరులుగా ఉన్నారని దానికి కారణం మోడీ అని ఆరోపించారు. ప్రభుత్వ సంస్థలన్నింటిని ఆదాని, అంబానీలకు మోడీ కారుచౌకగా అమ్మేస్తున్నారని చెప్పారు. వ్యవస్థలో మోడీ పరిపాలన చూసిన తర్వాత కేవలం కొంతమందికి కార్పొరేట్ వ్యక్తులకు పని చేసే వ్యక్తిగా కనబడుతున్నాడని తెలిపారు. ఇలాంటి ఎజెండా అంతా కూడా పబ్లిక్‌లోకి తీసుకెళ్లి రాష్ట్రంలో కేసీఆర్ కూడా ఈరోజు బీజేపీ వ్యతిరేకంగా పోరాటంలో కలిసి వస్తున్నారు. రాష్ట్రంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు బండి సంజయ్ కావచ్చు, బీజేపీ నాయకులు కావచ్చు రాహుల్ గాంధీని తప్పుడు కేసులు బనాయించి పార్లమెంటు సత్వత్వాన్ని రద్దు చేయడం చీకటి రోజుగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తులను కలుపుకుని భవిష్యత్తులో పోరాల్సిన అవసరం ఉందన్నారు. ఈ జన చైతన్య యాత్ర సభలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



జన చైతన్య యాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారిఐలయ్య

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



తెలంగాణలో ఈ నెల 17నుండి 29వరకు జరుగుతున్న జనచైతన్య యాత్ర ముగింపు సభ 29వ తేదీన హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్నారని, సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు నారిఐలయ్య పిలుపునిచ్చారు. అదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో జనచైతన్య యాత్రపోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం లాబాల బాటలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను సంపన్నులకు చౌకగా అమ్మేస్తుందని, నష్టాల పేరుతో పరిశ్రమను మూత వేసి కోట్లాది మంది కార్మికులను వీధి పిల్లల చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను అదాని, అంబానిలకు కట్టబెట్టి మరింత సంపన్నులను చేసిందన్నారు. రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీజేపీ ఆటలను పోరాటాల చరిత్ర కలిగిన తెలంగాణలో సాగకుండ చేయాలని, ప్రజలను, ప్రజాతంత్ర, లౌకిక శక్తులను కోరారు. 29న హైదరాబాద్‌లో జరిగే జన చైతన్య యాత్ర ముగింపు సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, కొండమల్లేపల్లి, పీఏ.పల్లి మండల కార్యదర్శులు లక్ష్మణ్‌నాయక్, పెరిక విజయ్, రాము, వెంకటేశ్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

27న జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ

నవతెలంగాణ-నల్లగొండ



మార్చి 17 నుండి 29 వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగే జనచైతన్య యాత్రల సందర్భంగా నల్లగొండలో 27న భాస్కర్ టాకీస్ వద్ద జరిగే సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీసభ్యురాలు తుమ్మల పద్మపిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని శ్రీనగర్‌కాలనీ శాఖ ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అవలంబించే ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మూడు బృందాలుగా రాష్ట్ర జాత నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 27న నల్లగొండలో పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నట్టు, దీనికి ప్రజలు, కార్మికులు, ప్రజా సంఘాలు అధిక సంఖ్యలో హాజరై యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ సభ్యులు నారి సుజిత్, నారి లక్ష్మి, కన్నె కంటి దుర్గాప్రసాద్, సౌమ్య మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు, నాయకులకు మధ్య ఆత్మీయవారధి..

- ఆత్మీయసమ్మేళనాలతో అనేక విషయాలు తెలుస్తాయి
- కార్యకర్తల శ్రమకు బీఆర్ఎస్‌లో కచ్చితమైన గుర్తింపు
- తిప్పర్తి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

ఆత్మీయ సమ్మేళనం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మధ్య మంచి వారధిగా ఉపయోగపడుతుందని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం తిప్పర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్‌లో పనిచేసే ప్రతి కార్యకర్తకు ఖచ్చితమైన గుర్తింపు లభిస్తుందని, మంచిఅవకాశాలు వస్తాయని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బారీ మెజారిటీతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలవబోతున్నారని, ప్రతిపక్షాల మతిలేని మాటలను ప్రజలు పట్టించుకోవడంలేదని, కేసీఆర్ నాయకత్వాన్ని మాత్రమే విశ్వసిస్తున్నారని చెప్పారు. జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని, దేశంలోనే ఎక్కడ ఇవ్వని పంట నష్టపరిహారం రైతులకు ఇవ్వబోతున్న గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని అభినందించారు. పార్టీ జిల్లా పరిశీలకులు మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామని, సమయానుకూలంగా మంచి అవకాశాలు అందుతాయని, ప్రతిఒక్కరు మరింత పట్టుదలతో పనిచేయాలని కోరారు. కేంద్రంలో బీజేపీ సీఎం కేసీఆర్ ఇమేజ్‌ని చూసి భయపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, రవీంద్ర కుమార్‌నాయక్, అమరుడు శ్రీకాంతాచారి, తల్లి శంకరమ్మ, జెడ్పీ ఫ్లోర్ లిడర్ పాశం రాంరెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు శ్యాం, మున్సిపల్ చైర్మెన్ సైదిరెడ్డి, పంకజ్ యాదవ్, కటికం సత్తయ్య గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీపీ విజయలక్ష్మి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పురస్కారాల వెనుక సర్పంచ్‌ల కష్టం ఉంది

గ్రామాలలో ముందెన్నడూ లేని పురోగతి

అవార్డుల ప్రధానోత్సవంలో మంత్రి జగదీశ్‌రెడ్డి

ఉత్తమ గ్రామ పంచాయతీ పురస్కారాల వెనుక సర్పంచ్‌ల శ్రమ దాగివుందని విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి స్పష్టం చేశారు. దానికి తోడు పంచాయతీ కార్యదర్శుల సమన్వయం ఉన్నందునే త్వరితగతిన తెలంగాణా పురోగతి సాధించిందని చెప్పారు. ఆదివారం సాయంత్రం నల్లగొండ జిల్లా కేంద్రంలో గుండెగోని మైసయ్య కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి పంచాయతీలకు దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ పురస్కారాల కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతనే ఇంతటి అభివృద్ధికి మూలంగా మారిందని కొనియాడారు. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రంలో ముందెన్నడూ లేని అభివృద్ధి జరగడం ఒక ఎత్తు అయితే ఈ దఫా సర్పంచ్‌లుగా గెలిచి సేవలు అందించిన వారు అదృష్టవంతులు కావడం మరో ఎత్తు అంటూ అభివర్ణించారు. సర్పంచ్‌లుగా ఎన్నిక కాకముందు ఆయా గ్రామాల పరిస్థితులు తాజాగా ఉన్న పరిస్థితులు అన్వయించుకుంటే అభివృద్ధిలో వచ్చిన మార్పు ఇట్టే తెలిపోతుందన్నారు. వైకుంఠదామలు, పల్లెప్రకృతి వనాలు, అంతర్గత రహదారుల నిర్మాణాలు ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయాన్నారు. అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతనే ముఖ్య కారణమని కొనియాడారు. నిధులు సకాలం రావడం లేదంటూ కొందరు చిల్లర నాయకులు అసత్య ప్రచారానికి దిగుతున్నారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం అభివృద్ధిలో పురస్కారం పొందిన సర్పంచ్‌లు, అధికారులు మంత్రి చేతుల మీదుగా అవార్డులందుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, జెడ్పీ చైర్మెన్‌లు బండా నరేందర్‌రెడ్డి, గుజ్జ దీపికా యుగంధర్‌రావు, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, రవీంద్రకుమార్‌నాయక్, గాధరి కిశోర్ కుమార్, యన్.భాస్కర్‌రావు, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, నల్లగొండ, సూర్యపేట కలెక్టర్లు వినయ్ కృష్ణారెడ్డి, వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఎక్కడున్నాడో ఏమో...43 ఏండ్ల తర్వాత ఇంటికి

- జైలు నుంచి ఇంటికి చేరిన మావోయిస్టు నేత గజ్జల సత్యంరెడ్డి అలియాస్ గోపన్న

నవతెలంగాణ-మిర్యాలగూడ

చదువుకుంటానని హైదరాబాద్‌కు వెళ్లి రాడికల్ ఉద్యమంతో ఏర్పడిన పరిచయంతో పీపుల్స్ వార్ పార్టీలో చేరి అజ్ఞాతంలోకి వెళ్లిన గజ్జల సత్యంరెడ్డి అలియాస్ గోపన్న 43 ఏండ్ల తర్వాత సొంతూరుకు చేరుకోవడం సంచలనగా మారింది.

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సత్యంరెడ్డి ఆదివారం తన స్వగ్రామానికి చేరుకోగా ఇన్నాళ్లకు స్వగ్రామాన్ని, కన్నవారిని, కుటుంబ సభ్యులను వెతుక్కుంటూ సొంత ఇంటికి చేరిన ఆయనను చూసేందుకు జనం తండోపతండాలుగా తరలివచ్చారు. మావోయిస్టు పార్టీ దండకారణ్య విస్తరణ కమిటీలో కీలక భూమిక వహించి, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేసిన గజ్జల సత్యంరెడ్డిపై పోలీసులు మోపిన అన్ని కేసులను కోర్టులు కొట్టివేయడంతో చత్తీస్‌ఘడ్ రాష్ట్రం రాయపూర్ జైలు నుండి విడుదలవ్వగా, తన స్థానిక ప్రజల సహకారంతో తనను తీసుకెళ్లేందుకు వచ్చిన తమ్ముడితో కలిసి ఎట్టకేలకు స్వగ్రామం సుబ్బారెడ్డి గూడేనికి చేరుకున్నాడు.

43 ఏండ్ల అనంతరం సొంతూరుకు, ఇంటికు చేరుకున్న సత్యంరెడ్డిని గ్రామస్తులు తొలుత పోల్చుకోలేకపోయినా నెమ్మదిగా గుర్తుపట్టి ఇక రాడేమో అనుకున్న తమ వాడిని కళ్లారా చూసుకొని ఆనంద భాష్పాలు రాల్చారు. ఈ సందర్భంగా సత్యంరెడ్డి తను పుట్టి పెరిగిన ఊరంతటిని సందర్శించి చిన్నప్పుడు తిరిగిన ప్రాంతాలను గ్రామస్తులతో కలిసి తిరుగుతూ, పెద్దల్ని కలిసి ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నాడు.

గ్రామస్తులతో కలిసి ఊరంతా తిరిగిన సత్యం తన కన్నవారిని మాత్రం కళ్లారా చూసుకోలేకపోయాడు. తాను జైల్లో ఉన్నప్పుడే తన తల్లిదండ్రులు మరణించడంతో వారిని కడసారి చూపు చూసుకోలేకపోయానని సత్యంరెడ్డి ఆవేదన చెందారు. అయితే తన అన్నను, తమ్ముడిని, వారి కుటుంబ సభ్యులను తిరిగి కలిసినందుకు సంతోషం వ్యక్తం చేశాడు. 43 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో **26 ఏళ్లు అడవిలో..17 ఏళ్లు జైలులో..**

హైదరాబాద్ ఏవీ కళాశాలలో ఇంటర్, ఆ తరువాత డిగ్రీ చదువుతున్న క్రమంలో విప్లవోద్యమం పట్ల ఆకర్షితులై 1980వ



సంవత్సరం ఆగస్టులో పీపుల్స్ వార్ పార్టీలో చేరిన గజ్జల సత్యంరెడ్డి అలియాస్ గోపన్న దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ విస్తరణకు పని చేశారు. మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకులు నల్ల ఆదిరెడ్డికి కుడి భుజంగా పనిచేస్తున్న క్రమంలో పలు ఎన్ కౌంటర్ల నుండి సత్యం రెడ్డి తృటిలో తప్పించుకున్నప్పటికీ 2006లో ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. సత్యంరెడ్డి పై చత్తీస్ ఘడ్ పోలీసుల పలు కేసులు మోపి రాయపూర్ జైల్లో నిర్బంధించారు. తనపై మోపిన పోలీస్ కేసులను కోర్టులు ఒక్కొక్కటిగా కొట్టివేస్తున్నప్పటికీ మరో కేసులో ఉన్నాడంటూ వరుస అరెస్టులు చేస్తూ పోలీసులు సత్యం రెడ్డిని నిరంతరంగా జైల్లో పెడుతూ వచ్చారు. తన అన్నను విడిపించేందుకు బెయిల్ కోసం సత్యంరెడ్డి తమ్ముడు చేసిన ప్రయత్నాలను ఇన్నాళ్లుగా పోలీసులు ఎప్పటికప్పుడు అడ్డుకోవడంలో సఫలీకృతమయ్యారు. దీంతో 17 ఏళ్ల పాటు సత్యం రెడ్డి జైల్లోనే మగ్గిపోయారు



తాజాగా చివరి కేసును కోర్టు కొట్టి వేసిన నేపథ్యంలో సత్యం రెడ్డి జైలు నుంచి విడుదలైన వెంటనే అక్కడికి వెళ్లిన తన తమ్ముడితో కలిసి స్థానిక ప్రజల సహకారంతో స్వగ్రామం మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డి గూడెం చేరుకొని కుటుంబ సభ్యులను కలుసుకోవడం జరిగింది.

జనజీవన స్రవంతిలోనే..

అజ్ఞాతంలో ఉండగానే సత్యంరెడ్డి తోటి పార్టీ సభ్యురాలని వివాహం చేసుకోగా ఆమె ఎన్ కౌంటర్ లో మరణించింది. అనంతరం ద్వితీయ వివాహం చేసుకున్నప్పటికీ ఆమె వివరాలు తెలియ రాలేదు. స్వగ్రామానికి చేరుకున్న సత్యం రెడ్డిని చూసేందుకు గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఆసక్తిగా తరలి రావడం విశేషం. కుటుంబ సభ్యులను కలుసుకున్న వేళ భావోద్వేగాపూరిత వాతావరణంతో అంతా కంటతడి పెట్టారు. విద్యార్థి దశ నుండి 43 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ విప్లవోద్యమంలో భాగమైన సత్యం రెడ్డి ఇక మీదట తను జనజీవన స్రవంతిలోనే కొనసాగుతానని, తిరిగి మావోయిస్టు పార్టీలోకి వెళ్లేది లేదంటూ చెప్పడం జరిగింది.

తెలంగాణకు శ్రీరామరక్ష కేసీఆర్

- కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టేందుకే కవితపై లిక్కర్ కేసు
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణకు శ్రీరామరక్ష కేసీఆర్ అని, రైతు బాంధవుడుగా కేసీఆర్ నిలిచారని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. వేములపల్లి మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం పట్టణంలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఉచిత విద్యుత్, రుణ మాఫీ, రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, కేసీఆర్ కిట్,తో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతూ రాష్ట్ర ప్రజలకు రైతు బాంధవుడుగా నిలిచారన్నారు. కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీ నుంచి నాయకత్వం వహిస్తున్న బండి సంజయ్, కిషన్‌రెడ్డిలు తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలపై మమకారం ఉంటే కేంద్రం నుంచి ప్రాజెక్టులు, నిధులు, విశ్వవిద్యాలయాలు, రైల్వే మార్గాలు తెప్పించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఇబ్బంది పెట్టేందుకే తెలంగాణ ఆడబిడ్డ కవితపై లిక్కర్ కేసు బనాయించారని ఆరోపించారు. బీజేపీ సీబీఐ, ఈడీ, ఎన్ఏఐ లాంటి సంస్థలను గుపిట్లో పెట్టుకుని ప్రతిపక్ష పార్టీల నాయకులను ఇబ్బందులు పెడుతుందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి వివరించాలని కార్యకర్తలకు తెలియ పరిచారు. ఒక వేములపల్లి మండలానికి ఎమ్మెల్యే భాస్కరరావు 315 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేశారని చెప్పారు. ఒక మండల ఆత్మీయ సమ్మేళనం చూస్తే కడుపు నిండిపోయిందని దీన్ని బట్టి చూస్తే మిర్యాలగూడలో గులాబీ జెండా ఎగరేయడం ఖాయమన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా మిర్యాలగూడలో గులాబీ పార్టీ విజయమని అర్థమైందన్నారు. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరావు మాట్లాడుతూ వేములపల్లి మండలంలో రోడ్లు, డ్రయినేజీ, సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు ఆరులైన పేదలందరికీ అందించామని చెప్పారు. కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వేములపల్లి మండల జెడ్పీటీసీ ఇరుగుదెండ్ల పద్మ వెంకటయ్య, సర్పంచులు ఎంపీటీసీలు పిఏసిఎస్ చైర్మెన్లు, బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

సోమవారం 27 మార్చి 2023



ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్‌కేంద్రంలోని వివేకానంద విద్యామందిర్ 1997-1998 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగింది.25 ఏండ్ల తర్వాత కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఇప్పటి వారి వారి స్థాయిలో పోల్చుకుంటూ ఆటపాటలతో అలరించారు. ఆనాటి గురువులను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించారు.అప్పటి విద్యార్థి ఇప్పుడు లెక్చరర్ అయిన మూల నవీన్‌రెడ్డి, మంచాల నవీన్, మహమ్మద్‌వలీపాషా, మామిడాల రాజేష్, వేణు, నాగమల్లేష్, సమ్మయ్య ఈ కార్యక్రమాన్ని ముందుండి నిర్వహించారు.



ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.50,116 విరాళం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని గుండెపురి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి గౌడ సంఘం సభ్యులు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయనిర్మాణానికి ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్‌కుమార్ తన వంతు సహకారంగా రూ.50,116 గ్రామ గౌడ పెద్దలకు అందజేశారు. గ్రామంలో నిర్మిస్తున్న ఆలయం వల్ల గ్రామస్తులకు మంచిజరగాలని కోరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేకు గౌడకులపెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.





గ్రంథాలయంలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తా

- మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రంథాలయం లో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం పురపాలక సంఘంపరిధిలోని గ్రంధాలయ భవనాన్ని ఆమె పరిశీలించారు. పోటీ పరీక్షల కోసం గ్రంథాలయంలో ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులు వారి సమస్యలను మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకుని వెళ్లారు.గ్రంథాలయం లో లైట్లు, ఫ్యాన్లు, స్టడీ చైర్స్, త్రాగు నీరు సౌకర్యం సరిగ్గా లేవని అట్లాగే అందరికీ ఒకే బాత్ రూమ్ ఉందని అందులో వాటర్ సౌకర్యం లేక చాలా ఇబ్బందికరంగా ఉందని వారు వివరించగా చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయం మౌలిక సదుపాయాలను వెంటనే ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మునిసిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి, దొంగరిబాబు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మభిక్షంను స్మరించుకోవడం సూర్యాపేట ప్రజల బాధ్యత

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ధర్మభిక్షంను స్మరించుకోవడమనేది సూర్యాపేట ప్రజల బాధ్యత అని ,సూర్యాపేట పేరు ప్రతిష్ఠలను దేశవ్యాప్తంగా ఇనుమడింప చేసిన మహనీయుడని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.మాజీ శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం 12 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక ఎన్టీఆర్ పార్క్ వద్ద గల ధర్మభిక్షం విగ్రహానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతోనే జీవితానికి వెలుగు అని నమ్మిన నేత ధర్మభిక్షం అన్నారు.ప్రజల కోసమే జీవితాన్ని దారాదత్తం చేసిన నాయకుడని కొనియాడారు.ఆయన జీవితం తరతరాలకు స్ఫూర్తి అన్నారు.కల్లుగీత కుటుంబంలో జన్మించిన ధర్మభిక్షం కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రమించారని తెలిపారు. దున్నేవాడిదే భూమి అన్నట్టుగా గీసేవాడిదే చెట్టు అన్న నినాదం ఇచ్చి వారి హక్కుల కోసం పోరాడారని పేర్కొన్నారు. ఆయన సాగించిన కృషి ఫలితంగానే ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా అమలులోకి వచ్చిందని చెప్పారు.ఈ సందర్భంగా సూర్యాపేట ముఖ ద్వారం అయిన చౌరస్తాకు ధర్మభిక్షంచౌక్‌గా నామకరణం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పెరుమాళ అన్నపూర్ణమ్మ,జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ గోపగాని



వెంకట్‌నారాయణగౌడ్, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్, కౌన్సిలర్లు లక్ష్మీకాంతమ్మ, రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, అనతుల యాదగిరిగౌడ్, ఆకుల లవకుశ,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారయణ, బూర బాలసైదులుగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, బైరు వెంకన్నగౌడ్, కక్కిరేని నాగయ్యగౌడ్,శెనగాని రాంబాబుగౌడ్, యూత్ నాయకులు ఎల్గూరి రాంబాబు, గుండపునేని కిరణ్,అనంతులవిజయ్, దేశగాని శ్రీనివాస్‌గౌడ్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.



సామాజికస్పృహలో భాగంగా వైద్య శిబిరాలు ఏర్పాటు

నవతెలంగాణ-సూర్యాపేట

సామాజికస్పృహలో భాగంగా ఈ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సోమయ్య,అనిల్‌కుమార్ తెలిపారు.ఆదివారం స్థానిక యూటీఎఫ్ భవన్‌లో మెడివిజన్ కంటి వైద్యశాల హైదరాబాద్ వారి సౌజన్యంతో ఉద్యోగులు,ఉపాధ్యాయుల, పెన్షనర్ల వారి ఆధారిత కుటుంబసభ్యులకు నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో వారు మాట్లాడారు.గతంలో కూడా అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు.90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.13 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించి వారిని హైదరాబాద్‌కు తరలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వెంకటయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు యాకయ్య, జిల్లా కార్యదర్శులు వీరారెడ్డి,పాపిరెడ్డి,రమేష్, వైద్య సిబ్బంది శేఖర్, వాసు,జిల్లా అకాడమిక్ కమిటీ కన్వీనర్ ఆర్.శ్రీను ,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాసాచారి, వివిధ మండలాల బాధ్యులు సీనయ్య, ఎన్.సైదా, పి.కర్నాకర్‌రెడ్డి, వై.లింగయ్య, డి.బాలాజీ, వి.గోవర్ధన్, డి చందు, చక్రు, వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.



పెదనాటి సరిత లేని లోటు తీర్చలేనిది

- తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్

నవతెలంగాణ-కోదాడరూరల్

మంచితనానికి మానవత్వానికి నిదర్శనంగా నిలిచిన పెదనాటి సరిత లేని లోటు వారి కుటుంబానికి తీర్చలేనిదని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ పేర్కొన్నారు.ఆదివారం మండలపరిధిలోని ద్వారకుంటలో గల వారి పరిశ్రమలో ఏర్పాటు చేసిన ఆమె ప్రథమవర్ధంతి కార్యక్రమానికి భర్త పెదనాటి వెంకటేశ్వరరావుతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పెదనాటి వెంకటేశ్వరరావు, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, డాక్టర్ ఏటుకూరి రామారావు,రావెళ్ల సీతారామయ్య, ముడియాల భారత్‌రెడ్డి,పోటు రంగారావు, వేముల వెంకటేశ్వర్లు, నలజాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిలుకూరు చరిత్ర ఎంత గొప్పదో..!



నవతెలంగాణ-చిలుకూరు

తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మనఊరు -మన చరిత్ర' కార్యక్రమంలో భాగంగా ఆదివారం చిలుకూరులో సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటన జరిగింది.రాజకీయాలకు అతీతంగా చిలుకూరులోని గ్రామపెద్దలు, సర్పంచ్, జెడ్పీటీసీ, దేవాలయ సంస్థ చైర్మెన్, గ్రంథాలయ చైర్మెన్, సింగిల్విండో చైర్మన్, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న చిలుకూరు గ్రామానికే చెందిన విద్యార్థులు తన ఊరు చరిత్రను రాయడానికి క్షేత్రస్థాయిలో విషయాలు తెలుసుకునేందుకు ఏ విధంగా అధ్యయనం చేయాలో అకాడమీ చైర్మెన్ జూలూరు వివరించి తెలిపారు.చిలుకూరులో 1969న మొదలైన గ్రంథాలయం వద్దకు వెళ్లారు.ఆ గ్రంథాలయ ఉద్యమంలో చిలుకూరు పాత్రను ఆ గ్రామపెద్దలను అడిగి విషయ సేకరణ ఎలా చేయాలో తెలిపారు.ఆనాటి విషయాలను, గ్రంథాలయాల ద్వారా తీసుకువచ్చిన చైతన్యాన్ని విద్యార్థులు తెలుసుకున్నారు.ఒక తరాన్ని ప్రభావితం చేయడంలో ప్రత్యక్షంగా గ్రంథాలయ పాత్రను గ్రామపెద్దలు చెబుతుంటే విద్యార్థులు గ్రహించారు.తన గ్రంథాలయానికి ఇంత గొప్పచరిత్ర ఉందని రాసుకున్నారు.చిలుకూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యకేంద్రానికి వెళ్లి ఆరోగ్యపరంగా చిలుకూరు ఏ విధంగా ఉంది? దీర్ఘకాలిక జబ్బులతో ఎంతమంది ఇబ్బంది పడుతున్నారు? సీజనల్‌వ్యాధులకు చికిత్స ఏ విధంగా అందుతుందో తెలుసుకున్నారు.గ్రామంలో ముత్యాలమ్మ గుడి నిర్మాణం దగ్గరికి వెళ్లి ఎంత కాలము నుంచి ఆ దేవతను పూజిస్తున్నారు ? స్థానిక దేవతలను కొలిచే సంస్కృతిపై, స్థానిక జానపదకళలు, సాంస్కృతిక నేపథ్యం గురించి సవివరంగా వివరాలు సేకరించారు.చిలుకూరులో కాకతీయుల కాలం నాటి కోదాడ రామాలయం దేవాలయ నిర్మాణం జరిగిన తీరును ఈ తరం విద్యార్థులు పెద్దలను అడిగి తెలుసుకున్నారు.ఎంతో ప్రశస్తి వహించిన దేవాలయం అదేవిధంగా ఆ ప్రాంగణంలో నిర్మించిన కోనేరును విద్యార్థులు చూశారు. కోనేరు నిర్మాణంలో దేవాలయ అవసరాలతో పాటుగా, వ్యవసాయ అవసరాలు తీర్చుకునే విధంగా నిర్మించిన మోటబావి నిర్మాణం అన్నది విశేషంగా ఉంది. సాధారణంగా కోనేరులో ఇలాంటివి కనిపించవు. చిలుకూరు కోనేరు కున్న ప్రత్యేకతను విద్యార్థులు పట్టుకోగలిగారు.కాకతీయుల కాలంనాటి చెన్నకేశవాలయం, శివాలయాల నిర్మాణాలు అద్భుత శిలా కౌశలంతో ఉన్నాయి.చెన్నకేశవాలయంలో పురాతన శాసనం ఒకటి ఉంది. దాని గురించి పాత చారిత్రక గ్రంథాలను తీసి పరిశోధించాల్సి ఉందని స్థానికులు తెలిపారు.ముస్లిముల

మసీదు, రామాలయం పక్కపక్కనే కలిసి ఉన్నాయి. అలాగే గ్రామంలో క్రిస్టియన్ల చర్చి కూడా ఉండడం మత సామరస్య చిహ్నంగా చిలుకూరు ఎంతో కాలంగా వర్ధిల్లుతూ ఉందని చిలుకూరు గ్రామస్తులు గర్వంగా చెబుతున్నారు. చిలుకూరులో రెవెన్యూ విధానం, వ్యవసాయ విధానం, పంటలు వాటి ఉత్పత్తులు తదితర విషయాలను మండల రెవెన్యూ అధికారి, వారి సిబ్బంది తెలియజేశారు.కోదాడకు హుజూర్నగర్ దారి మధ్యలోని చిలుకూరు గ్రామం అనేది ఒకనాడు ఎర్ర భావాలు విరబూసిన ఎర్ర జెండాగా రెపరెపలాడుతూ ఉండేది. చిలుకూరు అంటే వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో మరిచిపోలేని ఎన్నెన్నో ఘట్టాలకు ఊపిరి పోసింది. బేతఓలు జమీందారుపై ప్రజా పోరాటం చేయడానికి చిలుకూరే కేంద్రంగా ఉంది.8వ నిజాం రాష్ట్ర మహాసభ చిలుకూరులో జరిగింది.ఇక్కడే రావినారాయణరెడ్డి ఆ మహాసభకు అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డారని ఆ ఉద్యమ పోరాట ఘట్టాలను సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు దొడ్డ నారాయణరావు గుర్తు చేశారు.చిలుకూరులో ఆనాటి పోరాటయోధులు గుండెల పుల్లయ్య స్మారకస్థూపం చరిత్ర, దొడ్డ నరసయ్య పోరు చరిత్రను ఈ తరం విద్యార్థులు తెలుసుకొని తమ గ్రామ చరిత్రలో రికార్డు చేస్తున్నారు. తమ గ్రామానికి ఇంత గొప్ప పోరాట వారసత్వ చరిత్ర ఉందా అని విద్యార్థులు ఆశ్చర్యపోతున్నారు.కాంగ్రెస్‌కు చెందిన నాయకులు కూడా చిలుకూరులో ఉన్నారు.ఇప్పుడు బీఆర్ఎస్‌కు చెందిన నాయకుల సంఖ్య గణనీయంగా ఉంది. గత చరిత్రతో పాటుగా, తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత జరిగిన వేగవంతమైన మార్పులను, తెలంగాణలో నాడు- నేడు పరిస్థితులను బేరీజు వేసుకొని అభివృద్ధిని రికార్డు చేస్తున్నారు.ఎనిమిదేండ్లుగా జరుగుతున్న పునర్నిర్మాణ పనులను తమ గ్రామ చరిత్రలో నమోదు చేయబోతున్నారు. జననం దగ్గర నుంచి మరణం వరకు, వైకుంఠ దామాల వరకు, కొత్తగా నిర్మించిన ప్రభుత్వ భవనాలు, రోడ్లు తదితర అభివృద్ధి పనులు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, షాది ముబారక్, కల్యాణలక్ష్మి, ఆసరా పలురకాల పింఛన్లు ప్రభుత్వ పథకాలపై విశ్లేషణలతో తమ గ్రామ చరిత్రలో నమోదు చేయబోతున్నారు.ఇది రేపటి చరిత్రకు ఒక దారిగా నేటి మన ఊరు- మన చరిత్ర నిలవబోతోంది.



ఇంటిపన్నుల వసూళ్లకు స్పెషల్‌డ్రైవ్

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆదేశాల మేరకు ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో సిబ్బంది అధికారులు ఇంటి పన్ను వసూలు కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్నుల వసూలు కోసం వినూత్నరీతిలో ఇంటింటికి వెళ్లి ఇంటి యజమానులకు చేతులెత్తి నమస్కారం చేస్తూ ఇంటి పన్నులు చెల్లించాలని అభ్యర్థిస్తున్నారు.ఈ నెలాఖరి వరకు వందకు 100 శాతం ఇంటి పన్నులను వసూలు చేయాలని పైఅధికారుల నుండి ఆదేశాలు రావడంతో సిబ్బంది నిరంతరం మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డులకు వెళ్లి పన్నులను వసూలు చేస్తున్నారు.ఇంటి పన్నులు చెల్లించని వారి నల్లాకనెక్షన్లను తొలగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.



జిల్లా ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందుకున్న రెడ్లకుంట గ్రామం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని రెడ్ల కుంట గ్రామపంచాయతీ పచ్చదనం పరిశుభ్రతల విభాగంలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందుకుంది.జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీల పురస్కారాలు 2023 గాను ఈ పంచాయతీ ఎంపికైంది.ఆదివారం నల్లగొండలో జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో రాష్ట్రవిద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ సాధినేని లీల అప్పారావు అవార్డును అందుకున్నారు. పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్వికాస్ పురస్కారానికి తమ గ్రామం సంతోషంగా ఉందని సర్పంచ్ అన్నారు. గ్రామస్తులు అధికారుల సహకారంతో ఈ అవార్డు సొంతమైందని తెలిపారు.



బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని వెలుగుపల్లి గ్రామంలో రూ.15 లక్షల విలువగల సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.ఈ మేరకు బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి వెంకన్న,వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,ఎంపీటీసీ మట్టపల్లికవితాకుమార్, ఉపసర్పంచ్ మోదాల పరమేష్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఏప్రిల్ మాసంలో జరగనున్న జగ్జీవన్ రామ్,జ్యోతిబాపూలే,అంబేద్కర్ జయంతుల స్ఫూర్తితో రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు.ఆదివారం నేరేడుచర్లలోని టౌన్‌హాల్‌లో నిర్వహించిన ఆసంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మశాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తుందన్నారు.భారత రాజ్యాంగాన్ని మోసం చేస్తే దళితులు బలహీన వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు తొలగించబడతాయని పేర్కొన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనకరంగా ఉన్న రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఏప్రిల్ మాసంలో జరగనున్న మహనీయుల జయంతుల స్ఫూర్తితో జిల్లాలో రాజ్యాంగ రక్షణ కోసం యాత్రలు చేపట్టనున్నట్లు తెలిపారు.దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు అరికట్టాలని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలపై గ్రామ గ్రామాన



ప్రచారం నిర్వహిస్తామన్నారు.రాజ్యాంగ రక్షణ కోసం జరగనున్న యాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మద్రి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, జిల్లా నాయకులు కోదాటి సైదులు,దోరేపల్లి వెంకటేశ్వర్లు, గుర్రం ఏసు, సైదులు తదితరులు పాల్గొన్నారు.



తడి,పొడి చెత్త బుట్టలివ్వడం అభినందనీయం

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో ప్రజలు తడి,పొడి హానికరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ ట్రాక్టర్‌కు అందించుటకుగాను సుధాకర్‌పీవీసీ యాజమాన్యము ప్రజలలో అవగాహన కల్పించుటకుగాను గ్రీన్,రెడ్,బ్లూ డబ్బాలను అందించడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు.ఆదివారం స్థానిక వీవీఎన్ క్లేవ్‌లో సుధాకర్‌పీవీసీ వారి సహకారంతో తడి,పొడి చెత్తను వేరు చేసి ఇచ్చుటకు ఇంటికి (3)బుట్టలు ఉచితంగా పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి,సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్,మీలా వాసుదేవ్,వీవీ ఎన్‌క్లేవ్ కమిటీ సభ్యులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జనార్దన్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడిభిక్షం కోరారు.ఆదివారం మండలపరిధిలోని లక్ష్మీతండా, రాజునాయక్‌తండా గ్రామాల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదేశానుసారం ఆయా గ్రామాలలోని గ్రామ శాఖ అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.బీఆర్ఎస్ రాష్ట్రంలో చేపట్టిన ప్రజా సంక్షేమపథకాలను ప్రజలకు వివరించాలన్నారు.పార్టీ అధికారంలోకి రాకముందు,వచ్చిన తర్వాత రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనుల గురించి ప్రజలు గుర్తు చేసు కోవాలన్నారు.ప్రతిపక్షాలు చెప్పే అసత్య ఆరోపణలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ శ్రీనివాసనాయుడు, మండలఅధ్యక్షులు వంగాలశ్రీనివాసరెడ్డి, ఆయా గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.

రాములోరి కల్యాణానికి శ్రీరామ నామ లిఖిత తలంబ్రాలు అందజేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

శ్రీరామనవమి సందర్భంగా నేరేడుచర్ల శ్రీ అయోధ్య కోదండ రామాలయానికి శ్రీరామ నామాలు కలిగిన తలంబ్రాల బియ్యపు గింజలను హైదరాబాదు చందానగర్‌కు చెందిన శ్రీరామ భక్తురాలు చలువాది మల్లి ,విష్ణువందన ఆదివారం ఆలయ ధర్మకర్త పాల్వాయి రమేష్ అనిత దంపతులకు అందజేశారు.ఈ సందర్భంగా విష్ణు వందన మాట్లాడుతూ 2016 నుండి బియ్యపు గింజలపై పవిత్ర శ్రీరామ నామాలను తన స్వహస్తాలతో లిఖిస్తున్నానన్నారు. ఇప్పటివరకు ఏడులక్షలా 52 వేల 864 బియ్యపు గింజలపై అకుంఠిత దీక్షతో లిఖించానన్నారు. లిఖించిన బియ్యపు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని 30 ఆలయాలకు పైగా అందచేశానన్నారు.ఈ నెల 30న భద్రాద్రి ఆలయంలో నిర్వహించనున్న సీతారాముల వారి కల్యాణవైభవంలో ఉపయోగించే తలంబ్రాల కోసం 1,01,116 బియ్యపు గింజలను అందజేశానన్నారు.వీటితో పాటుగా మరో 36 వేల శ్రీరామ నామాల బియ్యపు గింజలను ఆంధ్రప్రదేశ్‌లోని ఆళ్లగడ్డ, విజయనగరం, తెలంగాణలోని హైదరాబాదు,కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట ప్రాంతాల్లోని 7



దేవాలయాల్లో నిర్వహించనున్న సీతారాముల వారి కల్యాణం కోసంసిద్ధం చేశానని, అవికూడా పంపిణీ చేస్తానన్నారు. నేరేడుచర్ల అయోధ్య కోదండ రామాలయానికి 5 వేలు, నూతనంగా నిర్మించిన గరిడేపల్లి మండలం ఎల్బీనగర్ దేవాలయానికి 3 వేలు, దిర్శించర్ల గ్రామంలోని రామాలయానికి 10వేల గింజలను అందజేసినట్లు వివరించారు.ఇలాంటి కార్యక్రమాలతో నేటి యువతకు భగవంతుని పట్ల మక్కువ చేయడంతో పాటుగా ప్రతి ఒక్కరిలో చిన్నతనం నుండే ఆధ్యాత్మిక చింతనకు దగ్గర చేయాలన్న సదుద్దేశంతో బియ్యపు గింజలపై సూక్ష్మ కళతో శ్రీరామ నామాలను లిఖిస్తున్నానని తెలిపారు.

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసును సీబీఐసీఐడీకి అప్పగించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసును సీబీసీఐడీకి అప్పగించాలని బీఎస్పీ మండలఅధ్యక్షులు కొమ్ము జయరాజ్ డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎంట్రన్స్ పరీక్షలు, ఉద్యోగ నియామక పరీక్షలు కూడా నిర్వహించడం చేతకావడం లేదన్నారు.2016లో ఎంసెట్ పరీక్ష పత్రం లీక్ వ్యవహారం ఘటనతో కూడా పాలకులు నిర్లక్ష్యాన్ని వీడలేదన్నారు.ఇప్పుడు టీఎస్పీటీఎస్సీ కార్యాలయం నుంచి ఏఈ, టెక్నికల్ జూనియర్ ఆఫీసర్ ఉద్యోగాల క్వశ్చన్ పేపర్ లీక్ అయ్యిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది నిరుద్యోగ యువకులు వేలాది రూపాయలు ఖర్చుపెట్టిఏండ్ల తరబడిగా కోచింగ్ తీసుకొని,ఉద్యోగాలకు ప్రిపేరవుతున్నారన్నారు.ఇప్పుడు తీరా పేపర్ లీకేజీతో వారంతా తీవ్ర నిరాశకు గురయ్యారన్నారు. నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



కార్పొరేట్ సేవలు ఉచితంగా అందించడం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఖరీదైన కార్పొరేట్ వైద్య సేవలు ఉచితంగా అందించడం అభినందనీయమని పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు అన్నారు.ఆదివారం పట్టణంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.కోవిడ్ వంటి మహమ్మారి వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ఉచిత వైద్యశిబిరాల ద్వారా పరీక్షలు నిర్వహించడం ఎంతో ఆవశ్యకమన్నారు.ఈ సందర్భంగా 190 మందికి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనర్సయ్య, సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు గడ్డంనర్సయ్య, మల్లేపల్లి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు విద్యాసాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి

చివ్వెంల :నూతన దంపతులను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆశీర్వదించారు.ఆదివారం మండలంలోని తిమ్మాపురంలో బీఆర్ఎస్వీ నాయకులు నెమ్మాది శ్రవణ్‌కుమార్ -దీపిక రిసెప్షన్‌కు హాజరై నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాదిభిక్షం, బీఆర్ఎస్ నాయకులు ధరావత్ బాబునాయక్, ఊట్కూరి సైదులు, జాల జయరాం, జటంగి నాగరాజు, గాయంసంజీవరెడ్డి, లారెన్స్, మల్లయ్య, వెంకట్‌రెడ్డి, జాన్‌రెడ్డి, నర్సిరెడ్డి, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
సోమవారం 27 మార్చి 2023



ఏప్రిల్ 3,4 తేదీల్లో బీసీల చలో ఢిల్లీ కార్యక్రమం

నవతెలంగాణ -భువనగిరి రూరల్

ఏప్రిల్ 3,4 తేదీల్లో తలపెట్టిన బీసీల చలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్‌ను ఆదివారం స్థానిక బీసీ కాలేజీ హాస్టల్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూనూరు నరసింహ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి, జనాభా గణనలో బీసీ కుల గణన చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రావుల రాజు ,బీసి యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి పాక రమేష్ యాదవ్, విద్యార్థి నాయకులు ఉడతల రమేష్ గౌడ్, కరీం,రవి,చంద్రశేఖర్ ,మహేష్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

నవతెలంగాణ- మోటకొండూర్



మండలంలోని చందేపల్లి గ్రామంలో ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఆయిల్‌ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. పీర్ల కొట్టం, క్రీడా ప్రాంగణం ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణ రెడ్డి ,గ్రామ సర్పంచ్ దూదిపాల మున్ని జలంధర్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు పారదర్శకంగా పరిహారం అందించాలి

- ప్రభుత్వం ప్రకటించినట్లుగా కౌలురైతులకు పరిహారం అందివ్వాలి
- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ -రామన్నపేట



వడగండ్ల అకాల వానకు నష్టపోయిన రైతులకు పారదర్శకంగా ప్రభుత్వ పరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యాలయంలో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన ఆకస్మిక వడగండ్లవర్షానికి రామన్నపేట మండలంలోని సిరిపురం, వెల్లంకి, కొమ్మాయిగూడం, సర్నేనిగూడెం గ్రామాల్లో వరిధాన్యం మొత్తం ధ్వంసమై రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లింపు కోసం వ్యవసాయ అధికారులను సర్వే చేయిస్తుండగా యాభై శాతం ధ్వంసమైన పంటనే సర్వే చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పచ్చగా ఉండి దాన్యం రాలిన పంటను పరిగణలోకి తీసుకోక పోవడం సరికాదన్నారు. 30 శాతం దాన్యం రాలిన వరిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. దెబ్బతిన్న వరి కోత సమయానికి మొత్తం తాలుగా మారి జరగాల్సిన నష్టమంతా జరుగుతుందన్నారు. కౌలు రైతులు అప్పులు చేసి పంట పండిస్తే నష్టం జరిగితే పంట వేసిన కౌలు రైతుకు కాకుండా భూ యజమానికి వేయడం మూలంగా కౌలు రైతులకు కన్నీరే దిక్కైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వామపక్షాల విజ్ఞప్తి మూలంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కౌలు రైతులకు కూడా పరిహారం అందించాలనీ ప్రకటించినా యాదాద్రిభువనగిరి జిల్లాలో కౌలు రైతుల పేర్లు నమోదు చేసుకోవడంలేదని ఆయన వాపోయారు. ఉత్వర్వులు రాలేదని అధికారులు సమాధానమిస్తున్నారన్నారు. రామన్నపేట మండలంలో వరి పంట నష్టపోయిన వారికి పారదర్శకంగా పరిహారం అందివ్వాలని లేని పక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని, ఇచ్చే పరిహారం కూడా ఎకరాకు రూ 30 వేలు అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) పార్టీ జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, బల్గూరి అంజయ్య, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, గాదె నరేందర్, వేముల సైదులు, బోళ్ళ వెంకన్న, ఎర్ర కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి



నవ తెలంగాణ- భూదాన్ పోచంపల్లి

సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని పోచంపల్లి మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొట్ట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బీజేపీ మతం మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 17వ తేదీన ప్రారంభమైన జనచైతన్య యాత్రలు రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతూ ప్రజలను చైతన్యం చేస్తున్నాయన్నారు. అదిలాబాద్‌లో చేపట్టిన జనచైతన్య యాత్ర ఈనెల 28 భువనగిరికి చేరుకుంటున్నదన్నారు. దుంపల మల్లారెడ్డి స్మారకర్థం ప్రారంభోత్సవం సందర్భంగా పెద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నామని సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు మండల కమిటీ సభ్యులు నెల కంటి జంగయ్య కలుకూరి బిక్షపతి భీమనపల్లి మాజీ ఎంపీటీసీ బూరుగు బిక్షపతి నాయకులు జనార్ధన్ రెడ్డి పాండురంగారెడ్డి మల్లయ్య సమల బుచ్చిరెడ్డి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్:మండలంలోని పటేల్ గూడెం, శర్బనాపురం గ్రామాల్లో జన చైతన్య యాత్ర, పార్టీజిల్లా కార్యాలయం ఈనెల 28న ఉన్న సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 28 భువనగిరిలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు పిక్క గణేష్, సుధ గాని సత్య రాజయ్య, నల్ల మాస తులసయ్య, పార్టీ సీనియర్ నాయకులు పులగం యాదిరెడ్డి ,బొమ్మకటి లక్ష్మీనారాయణ, గ్యార అశోక్, భాస్కర్ ,సైదాపురం నరసయ్య, కారే రాజు, సుధ గాని నరేందర్ ,నాగేష్ ,మల్లేష్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్:కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ, ప్రజా స్వామ్య పరిరక్షణే, లక్ష్యంగా సీపీఎం పార్టీ తలపెట్టిన జన చైతన్య యాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ కోరారు. ఆ పార్టీ అనాజిపురమ్ గ్రామ శాఖ సమావేశం నిర్వహించగా, ఆయన పాల్గొని, మాట్లాడారు.మోడీ ఎనిమిదెళ్ళ పాలనలో, పెట్రోల్, డీజిల్, గ్యాస్, ధరలను రోజు రోజుకు పెంచుతూ, పప్పు, ఉప్పు, బట్టలు, చెప్పులు, లాంటి అనేక వాటిపై జీఎస్టీ పేరుతో పన్నులు వేసి నిత్యావసర సరుకులు సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితి కల్పించిందన్నారు. ఈ నెల 28న ఉదయం 9 గంటలకు భువనగిరికి చేరుకుంటుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా స్వామ్య వాదులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్, అబ్దుల్లపురం వెంకటేశం, శాఖ కార్యదర్శి ఎదునూరీ వెంకటేశం, నాయకులు కడరి కృష్ణ, ముచపతీ బాలయ్య, గంగాదరి వెంకటేశం, మైలారం శివ, గంగనబోయిన పాండు, బోల్లేపల్లి కిషన్, ఆకుల బిక్షపతి లు పాల్గొన్నారు.

మేరు కులస్తులకు అండగా ఉంటా



- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

మేరు కులస్తులకు అండగా ఉంటానని, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటానని భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పెన్షనర్ల భవనంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. నిరుపేదల కులస్తులకు కుట్టు మిషన్లు అందజేయడంతో పాటు సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షల ఏసీడీపీనిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కులస్తులు ఐక్యంగా ఉంటూ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంతో వయప్రాసన వచ్చి మేరు సంఘ భవనాన్ని స్లాబ్ దశ వరకు నిర్మించుకోవడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం జిల్లా అడ హక్ కన్వీనర్ తాళ్ల భాస్కర్, తాళ్ల కిరణ్ కుమార్ పట్టణ అధ్యక్షుడు కీర్తి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రేణిగుంట్ల విట్టల్, ది కొండ వెంకటేష్, ఆదిమూలం బాలరాజ్, ప్రధాన కార్యదర్శి మేడిగ జగదీష్, కార్యదర్శి కొత్త కృష్ణవేణి, కోశాధికారి మోలుగూరి గౌరీ శంకర్ , మున్సిపల్ చైర్మెన్ ఏనబోయిన ఆంజనేయులు, మార్కెట్ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి , స్థానిక కౌన్సిలర్లు కుశంగుల ఎల్లమ్మ రాజు , ఏవి కిరణ్ కుమార్, మేరు కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



దేవుడు ఉన్న పట్టణంలో ప్రజలకు ఇబ్బందులా?

- గుట్ట పట్టణ బస్టాండ్ యథావిధిగా కొనసాగించాలి : పల్లా వెంకటరెడ్డి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

దేవుడు ఉన్న యాదగిరిగుట్ట పట్టణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి, ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణ బస్టాండు, పరిసర ప్రాంతాలను ఆయనతో పాటు , సీపీఐ జిల్లా పార్టీ బృందం పరిశీలించి స్థానిక ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణ బస్టాండ్ యథావిధిగా కొనసాగించాలన్నారు. యాదగిరిగుట్ట దేవాలయ పునర్నిర్మాణ పనులు చేపట్టే ముందే ఇక్కడి స్థానిక శాసన సభ్యురాలు నాయకత్వంలో అఖిలపక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేసి ప్రజలతో చర్చించి సంతృప్తి పరిచి ప్రణాళికను ఏర్పాటు చేసుకొని నిర్మాణ పనులు చేపడితే ప్రజలకు సమస్యలు లేకుండా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేదని తెలిపారు.దేవాలయం బస్టాండ్ ఆధారంగా గతంలో నుండి వేలాదిమంది జీవన ఉపాధి పొందుతున్నారని,అందరి ఉపాధికి నష్టం జరిగే విధంగా ఇక్కడ నిర్ణయాలు జరుగుతున్నాయన్నారు.మొదటగా అనేక సంవత్సరాలుగా కొండపైకి ఆటోలు నడుపుకుంటూ ఉపాధి పొందుతున్న ఆటో కార్మికులను నాలుగు ఘాటు రోడ్లు ఉన్నప్పటికీ కొండపైకి అనుమతించకపోవడంవల్ల ఉపాధి కోల్పోయి కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రజలకు ఇబ్బంది జరగకుండా ఈ న్యాయమైన దానికి తమ పార్టీ గా మద్దతిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, పెరబోయిన మహేందర్, ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మంద శంకర్,బండి అనిల్ ,గుండ్లపల్లి శ్రీరామ్, బట్టు సతీష్ రాజ్, గుండు నరసింహ, బొజ్జ సాంబేష్, పేర బోయినబంగారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దామాషా ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో రిజర్వేషన్ల అమలు
- లక్కీడ్రా లో వీడియో చిత్రీకరణ

నవతెలంగాణ- ఆలేరుటౌన్



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అధికారుల ప్రవేశపెట్టిన లిస్టు దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఆరుసార్లు అఖిలపక్ష సమావేశాల అనంతరం శనివారం సాయంత్రం తాసిల్దార్ రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా ఉన్నతాధికారుల, ఉన్నత స్థాయి ప్రజా ప్రతినిధుల సూచన మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో రిజర్వేషన్ల ఆమాలు ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. శనివారం ఉదయం 45 నిమిషాలలో దరఖాస్తుదారులతో ప్రజా ప్రతినిధుల ముందు సమావేశం ముగిసినప్పటికీ వాగ్వాదంతో వాయిదా పడింది. తిరిగి సాయంత్రం 5 6 గంటల సమయంలో వీడియోను చిత్రీకరించి డ్రా తీసినట్లు అధికారులు చెబుతున్నారు. గతంలో ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వం నుండి ఇతర లబ్ది పొందినట్లయితే వారిని గుర్తించి తొలగిస్తున్నట్లు తెలుస్తుంది. అందరి ఆమోదం మేరకు లబ్దిదారున్ని ఎంపిక చేస్తున్నామనిరెవిన్యూ అధికారులు మాత్రం చెబుతున్నారు. డ్రాలో వచ్చిన పేర్లను సైతం తిరిగి వడబోసి, అనారులను గుర్తించి తిరిగి అర్హత కలిగిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించడానికి అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

మీడియా జర్నలిస్టులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చివరి వరకు సహకరించాలని అధికారులు కోరుతున్నారు. ప్రచారం చేస్తూ వార్తలు ప్రచురించి దరఖాస్తుదారులను అయోమయానికి గురి చేయొద్దని కోరుతున్నారు. డబుల్ బెడ్ రూంలో ఇండ్ల పంపిణీ చివరి వరకు ఎవరో ఒకరు, అదేపనిగా అధికారులను వ్యతిరేకిస్తూనే ఉంటారని చర్చ జరుగుతుంది. సమస్యను జటిలం చేయొద్దని రెవిన్యూ అధికారులు

అన్ని వర్గాల ప్రజలను అఖిలపక్ష నాయకులను మీడియాను కోరడం విశేషం. నిజమైన లబ్దిదారులకు ఇళ్ల పంపిణీ జరుగుతుందని చెబుతున్నారు. పొలిటికల్ పార్టీ ల ఒత్తిళ్లకు తలగంగకుండా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని తాసిల్దార్ రామకృష్ణ తెలిపారు. ఆలేరు పట్టణంలో శనివారం షాదీ ఖానా, వై ఎస్ ఎన్ ఫంక్షన హల్ ఆవరణలో డబుల్ బెడ్ రూమ్ ఇలా ఎంపిక ప్రక్రియ రసభ సగా మారడంతో తాసిల్దార్ రామకృష్ణ జిల్లా కలెక్టర్ పామేలసత్పత్రికి పూర్తి వివరాలు తో కూడిన నివేదికను తాసిల్దార్ అంద చేసినట్లు తెలుస్తుంది. అఖిలపక్ష నాయకుల సమక్షంలో లబ్దిదారుల సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ,

ఉదయం 9 గంటలకు ప్రారంభమైన సమావేశం, ప్రారంభం కాగానే రసభసగా మారింది. కేవలం 40 నిమిషాలలో ముగిసింది. అధికార టీఆర్ఎస్ పార్టీ వారికే, అధికారులు కొమ్ము కాస్తున్నారని లబ్దిదారుల ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ లు 64 ఉన్నప్పటికీ, 500 పైచిలుకు దరఖాస్తులు రావడం తో, రెవిన్యూ అధికారుల గత సమావేశాల వడబోతలో 120 మిగిలాయి.గతంలో ప్రభుత్వం నుండి లబ్ది పొందిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వద్దని దరఖాస్తుదారులు నినాదాలు చేశారు. నిజమైన అర్హులనే గుర్తించాలని , అధికార పార్టీ వారు చెప్పిన వారికి కాకుండా మాకే ఇవ్వాలని పట్టుబట్టారు. ఇండ్లు ఉన్నవారు సైతం మాకు కావాలని రావడమేంటని ,గత 20 సంవత్సరాలుగా కిరాయిలకుంటున్న లబ్దిదారులు వాపోతున్నారు. కౌన్సిలర్ గుత్తా శమంత రెడ్డి నిజమైన లబ్దిదారులకు ఇల్లు కేటాయించాలని కోరుతూ నిరసన తెలిపారు. ఎస్ఐ ఎండి ఇద్రీస్ అలీ ఆధ్వర్యంలో రాజపేట యాదగిరిగుట్ట ఎస్ఐ లతోపాటు 20 మంది మహిళ పోలీసులు రంగ ప్రవేశం చేసి సభ వద్ద గొడవ జరగకుండా శాంతింప చేశారు. అల్లర్లు జరగకుండా పెద్ద ఎత్తున పోలీసులు హాజరు కావడం జరిగింది. 9 మంది కౌన్సిలర్లు గైరహాజరయ్యారు.

తాసిల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ నిజమైన లబ్దిదారులని గుర్తించి లాటరీ పద్ధతి ద్వారా త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. లబ్దిదారుల నుండి ఒత్తిడి తగ్గించేందుకే

పాలకపక్ష సభ్యులను ,అఖిలపక్ష నాయకులను ఒత్తులు లేకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగానే అధికారులు గోప్యంగా లాటరీ పద్ధతి ద్వారా వీడియో చిత్రీకరణలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రక్రియ డ్రా తీసి,

డ్రా తీసిన వాటిలో సైతం నిజమైన అర్హులను గుర్తించి ఇలా పంపిణీ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది.

శక్తివంతమైన, ఆరోగ్యకరమైన సమాజంకోసం ఆర్యజనని కృషి



నవతెలంగాణ- ఆలేరు టౌన్

శక్తివంతమైన, ఆరోగ్య కరమైన సమాజ నిర్మాణం కోసమే ఆర్యజనని కృషి చేస్తుందని హైదరాబాదు రామకృష్ణ మఠం ఆసుపత్రి డాక్టర్ అంజలి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం శ్రీ రామకృష్ణ విద్యాలయం ఆవరణలో గర్భిణీ స్త్రీల ఆరోగ్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ శిశువు యొక్క మానసిక, శారీరక ఎదుగుద లకు తల్లి ఆరోగ్యము ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్వర్యంలో, సంఘ మిత్ర సేవాసమితి, శ్రీ రామకృష్ణ విద్యా లయం సౌజన్యంతో జరిగిన గర్భిణుల అవగాహన సదస్సు వారికితో ఉపయోగ పడుతుందన్నారు. అనం తరం 'న్యూట్రీషన్ ఫుడ్ కిట్' లను పంపిణీ చేసారు. కార్యక్రమ సమన్వయకర్తగా శ్రీ రామకృష్ణ విద్యాలయ కరస్పాండెంట్ బండిరాజుల శంకర్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో సంఘమిత్ర సేవా సమితి అధ్యక్షులు బొట్ల సంపత్ కుమార్ దంపతులు, 5వ వార్డు కౌన్సిలర్ సంగు భూపతి, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ పెద్దలక్ష్మి, ప్రోగ్రామ్ ఇంచార్జ్ దశరథ, పులిపలుపుల మహేశ్, వడ్డెమాన్ కిషన్, పంగ భిక్షపతి, జూకంటి సిద్దులు, కంతుల శంకర్, దూడల వెంకటేశ్, చంద్రగిరి వెంకటేశ్, అయిలి సందీప్, మార్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం



ఆలేరు టౌన్:ఏప్రిల్ 2న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కోసం మండల కేంద్రంలో ఆదివారం కేజేఎస్ గార్డెన్ ఆవరణలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నాహక సమావేశం విజయవంతం కోసం ప్రతి పార్టీ సభ్యుడు కృషి చేయాలని కోరారు. ముఖ్యఅతిథిగా ఆత్మీయ సమ్మేళనం సమన్వయకర్త మోటకొండూరు జెడ్పీటీసీ పల్లా వెంకటరెడ్డి హాజరై ఏప్రిల్ 2న జరిగే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరవుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మెన్ వస్పురి శంకరయ్య , పీఏసీఎస్ చైర్మెన్ ఎం.మల్లేశం , మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్, కౌన్సిలర్లు బేతి రాములు ఆరు నరసింహులు, కందుల శ్రీకాంత్, జూకంటి శ్రీకాంత్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్, జూకాంటి శంకర్, మురిగాడి వెంకటేష్, జల్లి నరసింహులు,ఎ. బాలస్వామి, దాసి సంతోష్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, చిమ్మే శివమాలు, బీఆర్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఉపేందర్ రెడ్డి

ఆలేరు రూరల్:ఆలేరు నియోజకవర్గం నుండి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు గాంధీభవన్లో రాహుల్ గాంధీ యొక్క పార్లమెంటు సభ్యత్వం రద్దు చేసినందుకు చేపడుతున్న నిరసన కార్యక్రమానికి టీపీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి హాజరై నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు మండల పార్టీ అధ్యక్షులు యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

చందన పాఠశాల ఉన్నతంగా ఎదగాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

భవిష్యత్తులో చందన పాఠశాల ఉన్నతంగా ఎదగాలని మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఆనందచారి అన్నారు. శనివారం రాత్రి చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని చందన పాఠశాలలో 13వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడారు. తరగతి గది అనేది సమాజ మార్పుకు నాందిగా ఉండాలన్నారు. పిల్లల భవిష్యత్తుకు చందన స్కూల్ నాంది కావాలన్నారు. పిల్లల తల్లిదండ్రులు పాఠశాలకు మంచి సలహాలు, సూచనలు



ఇవ్వాలన్నారు. పిల్లల భవిష్యత్తుకు తల్లిదండ్రుల బాధ్యత ఎంత అవసరమో పాఠశాల యాజమాన్యానికి అంతే బాధ్యతగా ఉండాలని తెలిపారు. పిల్లలు శాస్త్రీయ అవగాహన, అల్లరి, ఆటలు, మారం చేసే స్వభావం, మట్టిలో ఆడడం తప్పు కాదన్నారు. ప్రకృతికి పిల్లలను అనుసంధానం చేయాలన్నారు. జ్ఞాపకం అనేది పిల్లల తెలివి కాదు ఆలోచన, పరిశోధన పిల్లల తెలివికి నిదర్శనమన్నారు. శ్రీశ్రీ కవితలు, ఠాగూర్ ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు పలువురిని అలరించాయి. అనంతరం చైర్మన్ రాజు, ఆనందచారిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బడుగు శ్రీరాములు, బత్తుల శంకర్, అవ్వారి గోవర్ధన్, సుభాశ్, ఎస్ఐ సాయిలు, నల్లగిరి నటరాజ్, ముత్యాల సత్తిరెడ్డి, ఉపాధ్యాయులు స్వప్న, నర్మద, పద్మ, అర్చన, రేణుక, జగదీశ్వరి, సౌమ్య, ఉషారాణి, చంద్రమౌళి, కొరియోగ్రాఫర్లు శ్రీను, అశ్విని పాల్గొన్నారు.



సాంబశివుని వర్ధంతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి కోనపురి సాంబశివుడి 12వ వర్ధంతిని వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మెన్ కోనపురి కవిత రాములు, కోనపురి సోదరుల అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ అమరేందర్ గౌడ్, రైతు ఎస్ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సూబ్బురు బీరు మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, యాదగిరిగుట్ట జడ్పిటిసి తోటకూర అనురాధ, పరమేశ్వర్ రెడ్డి, బి.ఆర్.ఎస్.వి నాయకులు తోట్ల స్వామి యాదవ్, జిహెచ్ఎంసి కార్పొరేటర్ మేకల లలిత యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్ : మండలంలోని దాసి రెడ్డిగూడెం గ్రామంలో ఉద్యమ నేత సాంబశివుడి 12 వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమురెల్లి సరిత సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు రాజా వర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్, నారి మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు క్రిస్టఫర్, పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి, మండల నాయకులు పాల్గొన్నారు.

రామన్నపేట : టీఆర్ఎస్ పార్టీ మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మావోయిస్టు నేత సాంబశివుడు 12వ వర్ధంతిని మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సాంబశివుడు అభిమానులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జెట్టి శివప్రసాద్ యాదవ్, ఏటెలి పరమేష్, సుర్వి రమేష్, తాప సంతోష్, కడారి మహేష్, నోముల విష్ణు, నాగటి ఉపేందర్, చీరబోయిన రవి, కొండగడప చింటు, జెల్లల మత్స్యగిరి, బత్తిని ఉపేందర్, భాను, కిరణ్,పాల్గొన్నారు.

వడాయిగూడెంలో దుర్గమ్మ తల్లికి శాంతి పూజ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని వడాయిగూడెం గ్రామంలో ఆదివారం సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో దుర్గమ్మ తల్లికి శాంతి పూజ మహోత్సవం పూజారి డుబ్బుల కుమారస్వామి సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ మాట్లాడుతూ మే 16 , 17 తేదీలలో గ్రామ దేవత దుర్గమ్మ తల్లి పండుగ ఘనంగా నిర్వహించాలని గ్రామ పెద్దల సమక్షంలో డుబ్బుల కుమారస్వామి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , గ్రామ ఉపసర్పంచ్ నీలా పోశెట్టి గౌడ్, కుల పెద్దలు శెట్టి కిరణ్ యాదవ్, బబ్బురి యాదగిరి గౌడ్ , చుక్కల శంకరయ్య యాదవ్ , కోట పెద్ద స్వామి , పబ్బాల లక్ష్మయ్య , కోట లక్ష్మయ్య , మాజీ సర్పంచ్ రాసాల అమృత నరసింహ యాదవ్ , గౌడ సంఘం అధ్యక్షుడు బబ్బూరి పోశెట్టి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈశ్వర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఎన్ఎస్‌యుఐ మండల వైస్ ప్రెసిడెంట్ ఈశ్వర్ జన్మదిన వేడుకలను మండలంలోని కొలనుపాక గ్రామంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు సుంకరి విక్రమ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు .అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బండపల్లి మహేష్ ,మైనార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ మక్సుద్ ,శ్రీధర్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్కంపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుని ఎన్నిక

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుని ఎన్నిక కాంగ్రెస్ ఆ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, ఎంపీపీ నూతి రమేష్, గరిసె రవి, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న, పాలకూర వెంకటేశం, బోళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షునిగా దేశి రెడ్డి వీరారెడ్డి, గ్రామ ప్రధాన కార్యదర్శిగా మేరెడ్డి రామలింగారెడ్డి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులుగా బుంగపట్ల మత్స్యగిరి, కేశ బోయిన నరసింహ, యూత్ అధ్యక్షులుగా నిమ్మల కృష్ణ, సహాయ కార్యదర్శిగా కేశ బోయిన ఉపేందర్, యూత్ ఉపాధ్యక్షులుగా బుంగపట్ల రాము, కనక బోయిన దర్శన్, యూత్ ప్రధాన కార్యదర్శిగా దేశి రెడ్డి సంతోష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు కేశబోయిన శంకరయ్య, కొండూరు సాయి, దేశి రెడ్డి కమలాకర్ రెడ్డి, పల్లెర్ల సుధాకర్, మేరెడ్డి వెంకట నరసింహారెడ్డి, నిమ్మల సత్యనారాయణ, దేశి రెడ్డి సాయి శ్రీకాంత్ రెడ్డి, నిమ్మల ఆంజనేయులు, భూక్య గోపి, చిట్టోజ్ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ -రాజపేట

మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి 229 వ రోజుకు చేరింది. ఈ దీక్షకి చల్లూరి చిన్న పోచయ్య, శ్యామలభాస్కర్, బల్లనరాహరి , కలకుంట్లకొమురయ్య, గోళికిరణ్, బొమ్మనరేష్, కటకంనగేష్, కటకంగణేష్ , గోట్టిపాములశ్రీనివాస్, గుర్రంసిద్దిరాములు, లెల్లెపటిపాపిరెడ్డి, బందెలయాదగిరి మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ ,ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీపై ఓపెన్ ఫోరం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని 34 గ్రామపంచాయతీలకు సంబంధించి ఉపాధి హామీ చట్టంలో చేసిన పనులపై గ్రామసభల తర్వాత మండల స్థాయిలో సోమవారం ఓపెన్ ఫోరం నిర్వహించనున్నట్లు భువనగిరి ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న ఉదయం 8 గంటలకు ఓపెన్ ఫోరం నిర్వహించినట్లు అధికారులు అందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు.

పీడిత ప్రజల ఆశాజ్యోతి బొమ్మగాని ధర్మభిక్షం : పల్లా



యాదగిరిగుట్ట

నవతెలంగాణ- యాదగిరి గుట్ట

పీడిత ప్రజల ఆశాజ్యోతి బొమ్మ గాని ధర్మభిక్షమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం 12వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపోవటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మబిక్షం ఆనాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం ,వెట్టిచాకిరి విముక్తి కోసం పీడిత ప్రజలకు అండగా పోరాటాల నిర్వహించినారని, ముఖ్యంగా గీతా కార్మికుల సమస్యలపై అలుపెరగని పోరాటం నిర్వహించి అనేక హక్కులను గీతా కార్మికులకు సాధించిన ఘనత ఆయనదే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ, కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, ఏశాల అశోక్, చెక్క వెంకటేష్, బోడ సుదర్శన్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బురి శ్రీధర్, పేరబోయిన మహేందర్, గీతా పనివారుల సంఘం జిల్లా నాయకులు బండపల్లి నరసింహ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య,పేరబోయిన బంగారి, మాటూరు మల్లయ్య గోపగాని రాజు, పోన్నబోయిన వెంకటేష్, కంబాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : ప్రజల మనిషి ధర్మ బిక్షం నవ తెలంగాణ భువనగిరి ప్రజల కోసం తన జీవిత కాలమంతా పనిచేసిన మహొన్నతమైన వ్యక్తి తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఎంపీ ధర్మ బిక్షం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ కొనియాడారు ఆదివారం సీపీఐ సీనియర్ నాయకులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మ బిక్షం 12వ వర్ధంతిని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగాసీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



చౌటుప్పల్

ఏశాల అశోక్, గీత పనివారల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండ్ల లక్ష్మయ్యలు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసిన సందర్భంగా ధర్మబిక్షం 480 మంది అభ్యర్థులపై భారీ మెజారిటీతో గెలుపొందడం వారి చేసిన త్యాగాలకు నిదర్శనమని కొనియాడారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తుపుల అభిలాష్ ,పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం ,మండల కౌన్సిల్ సభ్యులు రాములు పాల్గొన్నారు.

రాజాపేట: బొమ్మగాని ధర్మ భిక్షం 12వ వర్ధంతిని మండలంలోని బేగంపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ళ లింగం, ఏఐటియుసి మండల కార్యదర్శి మూల పోచయ్య, చెడదీపు రామస్వామి, వెంకటయ్య, నరసింహులు, ప్రభాకర్, బాల్ నర్సయ్య, రంగ బాల నర్సు



యాదగిరిగుట్ట

,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఆదివారం గౌడసంఘం ఆధ్వర్యంలో మాజీ పార్లమెంట్ సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు బొమ్మగాని ధర్మబిక్షం 12వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణకేంద్రంలోని ధర్మబిక్షం విగ్రహానికి గౌడసంఘం నాయకులు, కులస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం మాట్లాడారు. బొమ్మగాని ధర్మబిక్షం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, మారగోని అశోక్‌గౌడ్, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, బొడిగె బాలకృష్ణ, సందగల్ల సతీశ్, ఉడుగు మల్లేశ్‌గౌడ్, రమేశ్‌గౌడ్, చెవగోని మహేశ్, ఉష్కాగుల నాగరాజు, సుర్వి నర్సింహాగౌడ్, చెరుకు శివ, లింగస్వామి, బత్తుల స్వామి, మునుకుంట్ల జంగయ్య, బాలగోని మహేశ్ పాల్గొన్నారు.



రాజాపేట

వడాయిగూడెం, తాజ్‌పూర్, నమాత్‌పల్లి గ్రామాలకు జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు అందుకున్న సర్పంచులు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని వడాయి గూడెం గ్రామ గ్రామ సర్పంచ్ గుండు మనీష్ కుమార్ గౌడ్ నల్లగొండ పట్టణంలో జరిగిన గ్రామ పంచాయతీ జాతీయ అవార్డు పురస్కారలలో భాగంగా ఆదివారం ఉత్తమ జిల్లా స్థాయి గ్రామపంచాయతీ జాతీయ అవార్డును జిల్లా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు గ్రామస్తులకు , గ్రామ పెద్దలకు గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. అనంతరం గ్రామస్తులు గ్రామ పెద్దలు వార్డు సభ్యులు సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ కు అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ,



అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి , జడ్పిటిసి బీరు మల్లయ్య , ఎంపీడీవో నరేందర్ రెడ్డి , గ్రామ కార్యదర్శి ఆమని పాల్గొన్నారు.



తాజ్ పూర్ సర్పంచ్....

మండలంలోని తాజ్‌పూర్ గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్ , పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఉప సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ లు జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీ జాతీయ అవార్డును ఆదివారం నల్లగొండ పట్టణంలో జరిగిన గ్రామ పంచాయతీ జాతీయ అవార్డు పురస్కారలలో భాగంగా జిల్లా విద్యుత్ శాఖ మంత్రి గుంతకంట్ల జగదీష్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు గ్రామస్తులకు , గ్రామ పెద్దలకు గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తాజ్‌పూర్ గ్రామానికి ఉత్తమ గ్రామపంచాయతీ జిల్లా స్థాయి అవార్డు రావడం పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి , జడ్పిటిసి బీరు మల్లయ్య , డీపీఓ సునంద, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీ ఓ



అనురాధ దేవి పాల్గొన్నారు.

నమాత్‌పల్లి సర్పంచ్....

మండలంలోని నమాతుపల్లి గ్రామ సర్పంచ్ ఎల్లముల శాలిని జంగయ్య యాదవ్ జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీ జాతీయ అవార్డును , ఉత్తమ పంచాయతీ కార్యదర్శి ప్రశంసా పత్రాన్ని శ్రీనివాస్ రెడ్డి ఆదివారం నల్లగొండ పట్టణంలో జరిగిన గ్రామ పంచాయతీ జాతీయ అవార్డు పురస్కారలలో భాగంగా జిల్లా విద్యుత్ శాఖ మంత్రి గుంతకంట్ల జగదీష్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాలిని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు గ్రామస్తులకు , గ్రామ పెద్దలకు గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు గ్రామ పెద్దలు వార్డు సభ్యులు ఏలముల శాలిని జంగయ్య యాదవ్ కు అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి ,జెడ్పీటీసీ బీరు మల్లయ్య , జెడ్పి సిఈఓ సిహెచ్ కృష్ణారెడ్డి, డీపీఓ సునంద, ఎంపీడీవో నరేందర్ రెడ్డి , గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్ఎస్ మండల ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య కోరారు. ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు హాజరవుతున్నట్టు తెలిపారు.ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కుటుంబసభ్యులంతా సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

మనస్తాపంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-తిరుమలగిరి

మనస్తాపంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని రాఘవపురం గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది.ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం..తిరుమలగిరి మండలం రాఘవపురం నివాసానికి చెందిన భూక్యా పంతులు(27)తన భార్య భద్ర ఎనిమిదేండ్లుగా సంసారానికి రావడం లేదు. దీంతో మనస్తాపం చెంది శనివారం రాత్రి తాను పనిచేసే మామిడితోటల ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుని తల్లిభూక్యా సత్తమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆపదలో అండ ప్రమాదబీమా

- డ్రైవర్లంతా లైసెన్స్‌లు కలిగి ఉండాలి
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఆపద సమయాల్లో డ్రైవర్లు వారి కుటుంబాలకు కొండంత అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన డ్రైవర్స్ ప్రమాద బీమా అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.రోడ్డుప్రమాదంలో మృతి చెందిన తుమ్మలపెన్‌పహాడ్, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన డ్రైవర్ మిత్రులు మృతి చెందగా వారి కుటుంబాలకు డ్రైవర్ ప్రమాదబీమా కింద మంజూరైన రూ.5లక్షల చెక్కును ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వారికి అందజేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతో మంది డ్రైవర్లు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.తద్వారా వారి కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయని, వారు బతికి ఉన్న కాలంలో కూడా జీవితబీమా కట్టుకోలేని పరిస్థితి వారిదన్నారు.అలాంటి వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ డ్రైవర్ల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని 2015 లో వారికి రూ.5 లక్షల ప్రమాదబీమాను అమలు చేశామన్నారు. . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు.ఆదివారం పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ మార్షల్ కార్యక్రమములో ఆమె పాల్గొని మాట్లాడారు.మెప్మా,మున్సిపల్ సిబ్బందితో పట్టణ పరిశుభ్రత మీద ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దన్నారు.చెత్తను తడి, పొడి హానికర చెత్తగా వేరుచేసి మున్సిపాలిటీకి చెందిన స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని కోరారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడవద్దని ,బహిరంగ మలమూత్ర విసర్జన చేయొద్దన్నారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో దేశంలోనే కోదాడ పురపాలకసంఘాన్ని మెరుగైనస్థానంలో ఉంచాలని కోరారు. పట్టణ ప్రజలందరి సహకారంతో దీనిని సాధించగలమన్నారు.పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ భవాని, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల మహానాయకుడు ధర్మభిక్షం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

బడుగు,బలహీన వర్గాల కోసం పని చేసిన మహానాయకుడు ధర్మభిక్షం అని సీపీఐరాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లావుల రాములు అన్నారు.ఆదివారం పట్టణంలో ఆ పార్టీ కార్యాలయంలో ధర్మభిక్షం 12వ వర్ధంతిసభ జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రెండుమార్లు,ఎంపీగా ఒకసారి, ఎమ్మెల్యేగా ఒకసారి ఎన్నికై ప్రజాసేవ చేశారన్నారు.కమ్యూనిజం భావజాలాన్ని వ్యాప్తి చేసిన మహానాయకుడు అన్నారు.బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసమే జీవితాంతం కృషి చేశారన్నారు.అఖిలభారత గీత పని వారిలో సమాఖ్య నిర్మాత అన్నారు.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు కొనియాడారు.ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు పాలకూరిబాబు, దేవారం మల్లీశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ, ఎల్లావుల రమేశ్,మామిడి వెంకయ్య,ఇందిరాల వెంకటేశ్వర్లు, జడవెంకన్న, జక్కులరమేశ్, శ్రీను, కె.నాగేశ్వర్, మామిడి నర్సయ్య, పాల్గొన్నారు.

'డబుల్' లబ్దిదారుల జాబితాను వెల్లడించాలి

- లేనిపక్షంలో అర్ధనగ్న ప్రదర్శన చేస్తా

నవతెలంగాణ-కోదాడరూరల్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల జాబితాను వెల్లడించాలని, లేనిపక్షంలో అర్ధనగ్న ప్రదర్శన చేస్తానని సామాజిక కార్యకర్త కొల్లు వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరిగి వారం రోజులు గడిచిపోయినప్పటికీ లబ్దిదారుల జాబితాను వెల్లడించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో కోదాడ మండలంలో దళితబంధు లబ్దిదారుల ఎంపికలో అవినీతి జరిగిందన్న ఆరోపణలు వచ్చాయని గుర్తు చేశారు.ఇప్పుడు డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులను డ్రాపద్ధతిలో ఎంపిక చేసి వారం రోజులు గడిచిపోయినా ఎంపికైన లబ్దిదారుల జాబితాను బహిరంగపర్చక పోవడంతో ఈపథకంలోనూ అవినీతి జరుగుతు న్నదేమోననే భయాందోళనలు దరఖాస్తు దారుల్లో మొదలయ్యాయని తెలిపారు.బాలాజీనగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల జాబితాను వెంటనే కోదాడ మున్సిపల్ ఆఫీస్, తహసీల్దార్ ఆఫీస్, ఆర్డీవో ఆఫీస్ నోటీస్ బోర్డుల్లో పెట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో లబ్దిదారుల జాబితాను ప్రకటించేంత వరకు.అధికారుల భాధ్యతారాహిత్యానికి నిరసనగా నేటి నుండి పట్టణ పరిధిలో అర్ధనగ్నంగా సంచరిస్తూ అధికారులకు నా నిరసనని తెలియజేస్తానని హెచ్చరించారు.



ఘనంగా డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్ కూతురు నిశ్చితార్థం

- హాజరైన పలువురు ప్రముఖులు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ సుందరి కిరణ్‌కుమార్ కూతురు ప్రవళిక నిశ్చితార్థం సందీప్‌తో ఆదివారం స్థానిక రవిమహల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది.వేడుకలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరై కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రితో పాటు తుంగతుర్తి ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్‌రావు, జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, ఉమ్మడి జిల్లా యూత్ అధ్యక్షులు మారుపెద్ది శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ అన్నపూర్ణ, జెడ్పీటీసీ జీడిభిక్షం, రాష్ట్ర నాయకులు ఉప్పలఆనంద్,గుర్రం సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నాణ్యమైన విద్యను అందించినప్పుడే గుర్తింపు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు నానమైన విద్యను అందించినప్పుడే ఆ పాఠశాలకు మంచి గుర్తింపు వస్తుందని ఎంఈఓ మాతృనాయక్ అన్నారు. శనివారం రాత్రి కొండమల్లేపల్లి పట్టణంలోని కేఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సంస్కృతి ది స్కూల్ ఎనిమిదవ యానివర్స్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యతతో కూడిన విద్యానందిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసే విధంగా విద్యను బోధించినప్పుడే అలాంటి పాఠశాలకు మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎస్.శ్రీనివాసులు, ఎస్ఐ పీ. వీరబాబు, పాఠశాల కరస్పాండెంట్ కట్ట వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అన్నదానం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండలంలోని ఎల్లాపురం తండాలో శ్రీ మారమ్మ తల్లి జాతర సందర్భంగా హైదరాబాద్ కార్, ఆటో, స్టార్స్ వారి ఆధ్వర్యంలో మహా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం ఆటో యూనియన్ నాయకులు అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు ఎల్లాపురం తండ కార్, ఆటో హైదరాబాద్ యూనియన్ తరుపున భోజనాలు పెట్టారు. ఈ కార్యక్రమంలో కార్, ఆటో స్టార్స్ హైదరాబాద్ యూనియన్ నాయకులు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కోర్రా శంకర్‌నాయక్, కోర్ర భాస్కర్‌నాయక్, డాక్టర్ వెంకటేశ్వర్లు, రఘునాయక్, కొర్ర లాల నాయక్, రమావత్ స్వామినాయక్, కొర్ర లాలూ, కొర్ర శ్రీను, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు అన్యాయం

నవతెలంగాణ-సూర్యాపేట

రాహుల్‌గాంధీ పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయడం అన్యాయమని, ఈ చర్య ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం దుష్ట సంప్రదాయానికి తెర లేపిందని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదని కాంగ్రెస్ రాష్ట్రఅధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు.రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దును నిరసిస్తూ ఆదివారం స్థానిక కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో జిల్లా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ ఆలేటీ మాణిక్యం చేపట్టిన నిరసన దీక్ష ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.రాహుల్‌గాంధీకి జైలుశిక్ష విధించినా, పార్లమెంటు సభ్యత్వం రద్దు చేసినా భయపడేది లేదని హెచ్చరించారు.గాంధీ కుటుంబం ఇటువంటి చిల్లర చేష్టలకు భయపడి వెనుకంజ వేసే ప్రసక్తే లేదన్నారు. ఆయన పార్లమెంట్‌లో మోడీ-అదానీ స్నేహ సంబంధాలు,రూ. 20,000 కోట్ల రూపాయల అవినీతి తదితర అంశాలపై లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక మొహం చాటేసి తోక ముడిచిన మోడీ, ఈ పరిస్థితిని ఎదుర్కొనే ధైర్యం లేక రాహుల్‌గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకను అణిచివేయాలని అనుకుంటే అది బీజేపీ ప్రభుత్వ తెలివితక్కువతనంగా భావించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కుందమళ్ళ శేఖర్, కార్యదర్శి కిరణ్, నరేందర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



కోదాడరూరల్ : మండలపరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో రాహుల్‌గాంధీపై లోక్ సభ సభ్యత్వం రద్దు చేయటాన్ని నిరసిస్తూ ఆదివారం కాంగ్రెస్ నాయకులు అన్నెం పాపిరెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల లక్ష్మారెడ్డి, అన్నెం నర్సింహారెడ్డి, చిన్నవెంకట్‌రెడ్డి, పాపులు, పెద్దవెంకట్‌రెడ్డి, అంజిరెడ్డి, శంకర్, కోటయ్య, వీరనాగిరెడ్డి, సంతోష్, దాసు, సైదిరెడ్డి పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్


నవతెలంగాణ-చివ్వెంల

ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 ఎన్నికల్లో నిరుద్యోగులకు నిరుద్యోగభృతి ఇస్తామని చెప్పి, 2018 నుండి ఇప్పటివరకు 50 నెలలు గడుస్తున్న నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు.ఆదివారం చివ్వెంల, గుంజలూరు గ్రామాలలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.సూర్యాపేట నియోజకవర్గంలో ఉన్న ప్రతి నిరుద్యోగికి నిరుద్యోగ భృతి ఇచ్చిన తర్వాతే ముఖ్యమంత్రి కేసీఆర్ ఓట్లు అడగాలన్నారు.టీఎస్పీఎస్సీ పేపరులీకేజీలో ప్రభుత్వ అసమర్థతతో నిరుద్యోగులు తీవ్రమానసిక వేదనకు గురవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండలఅధ్యక్షులు పేర్వాల లక్ష్మణరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ధరావత్ శ్రీను, వాసునాయక్,జిల్లా నాయకులు కొణతం అప్పిరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి జంపాల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు మాధవరపు అనిల్‌రావు, మైనార్టీ నాయకులు పఠాన్‌పాషా, ఉపోజు వీరాచారి, అశోక్, వెంకటాచారి, భయ్యా ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామశాఖ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని తొండ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ మండలశాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.అనంతరం నూతన గ్రామశాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.గ్రామఅధ్యక్షులుగా ఎల్లాంల నాగరాజు, ఉపాధ్యక్షులుగా జెర్రిపోతుల కేశవులు, ప్రధానకార్యదర్శిగా కమ్మంపాటి ఎల్లయ్య, కార్యదర్శిగా వేల్పుల సమ్మయ్య, కోశాధికారిగా గొలుసుల వెంకన్న, సహాయకార్యదర్శిగా ఎల్లాంల రాములు, రైతు విభాగం అధ్యక్షులుగా తెరాటి సోమన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు ఏ ఆపదొచ్చినా పార్టీ అండగా ఉంటుందన్నారు.ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అన్ని వర్గాల వరకు న్యాయం జరుగు తుందన్నారు. కొంతమంది కాంగ్రెస్‌ను ఖతం చేయాలనుకోవడం పగటి కల అవుతుందన్నారు.ఈ సందర్భంగా టీడీపీకి చెందిన సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్‌కు చెందిన భూతం లింగయ్య ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి వచ్చిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షులు పాలకుర్తిరాజయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అరవింద్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, గుండెపురి ఎంపీటీసీ ధరావత్ జుమ్మిలాల్, వార్డుసభ్యులు వేల్పుల నర్సయ్య, శివరాత్రి వెంకన్న, కమ్మంపాటి ఎల్లయ్య, సీనియర్ నాయకులు భూతం లింగయ్య, తేరటి ఎంకన్న, కిష్టయ్య, నీరటి వెంకన్న పాల్గొన్నారు.





సూరారంలో తూదురుగాలి బీభత్సం

- నేలకొరిగిన చెట్లు, పంటలు, కరెంట్ స్తంభాలు
- విలవిలలాడిన రైతులు
- సుమారు 10 ఇండ్ల వరకు లేచిపోయిన ఇంటి కప్పులు..
- అర్ధగంట సేపు వీచిన ఈదురుగాలికి భయభ్రాంతులకు గురైన గ్రామీణులు
- కక్కిరేణిలో ధ్వంసమైన నిమ్మతోట

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని సూరారం గ్రామంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో వీచిన ఈదురు గాలి గ్రామంలో బీభత్సాన్ని సృష్టించింది. గ్రామ ప్రజలు అర్ధగంట సేపు వీచిన ఈదురుగాలితో భయభ్రాంతులకు గురయ్యారు. ఏమి జరుగుతుందో తెలియక భయాందోళన గురయ్యారు. లెక్కలేనని చిన్న పెద్ద చెట్లు, 10 వరకు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పదుల సంఖ్యలో ఇంటి పై కప్పులు లేచిపోయాయి. ఇంటి పై కప్పులు లేచిపోవడంతో పేద ప్రజలు నిలువ నీడ లేకుండా పోయారు. కరెంటు సరఫరా నిలిచిపోవడంతో గ్రామం అంధకారమైంది. రోడ్డుకు అడ్డంగా పడ్డ వృక్షాలను గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన తొలగించి వేశారు. మండలంలోని కక్కిరేని గ్రామంలో ఉరుములు మెరుపులతో ఒక్కసారిగా వేసిన ఈదురుగాలికి నల్ల యాదయ్య అనే రైతుకు చెందిన నిమ్మతోట లోని చెట్లు కూకటి వేళ్లతో నేలకొరిగాయి. నిమ్మకాయలు రాలి నేలపాలయ్యాయి. కోతకు సిద్ధంగా ఉన్న వరిచెల్లల్లో వడ్లు ర్యాలీ నేలపాలయ్యాయి. గాలి వీస్తున్నంత సేపు రైతులు పంట చల్లని చూస్తూ విలవిల్లాడిపోయారు.



పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరు టౌన్ :భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) తెలంగాణ రాష్ట్ర రెండో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ఆదివారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్య క్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ కార్మిక హక్కుల కోసం ఉద్యమిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్ల ఉపాధ్యక్షులు కల్లపు చంద్రయ్య, సహాయ కార్యదర్శి ఎలగందుల సిద్దులు, జెట్టి లక్ష్మణ్ ,నాయకులు పంజాల మురళి, శ్రీశైలం, ఇక్కిరి సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఆలేరురూరల్:ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ఆదివారం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి మామిడి కాయలు నేలరాలాయి. నేలరాలిన మామిడియాలను బీజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. రైతులకు భరోసా కల్పించి అకాల వర్షానికి నష్టపోయిన రైతు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

అయ్యప్పస్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

- డ్రా పద్ధతిన అధ్యక్షుని ఎన్నిక

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని అయ్యప్ప స్వామి దేవాలయం నూతన కమిటీని ఆదివారం గురుస్వామి పత్తి రాంబాబు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొమ్ము రాందాస్ గురుస్వామి, ఉపాధ్యక్షులుగా పిట్టంపల్లి హరికృష్ణ, కాటు కృష్ణ, కార్యదర్శిగా వల్లెపు నాగార్జున, సహాయ కార్యదర్శులుగా పెంచలయ్య, సాంబశివ రాజు, కోశాధికారిగా వినోద్, ప్రచార కమిటీ కార్యదర్శిగా టీకే.ప్రకాష్, సైదిరెడ్డి ఎన్నిక అయ్యారు. గౌరవ అధ్యకులుగా శ్రీమన్నారాయణను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు చిన్ని, వాసు, రమణ, నందికొండ వైస్ చైర్మెన్ మంద రఘువీర్, కౌన్సిలర్ రమేష్ జి, మోహన్ నాయక్, రాంబాబు, బాలాజీ, శంకర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

వాకిటి రామ్ రెడ్డికి జల కవిరత్న పురస్కారం

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండల పరిధిలోని పులిగిల్ల గ్రామనికి చెందిన ఆత్మీయ బారతి సాహిత్య సేవ సంస్థ అధ్యక్షులు , అభినవ కవి ,పుడమి రత్న అవార్డు గ్రహీత వాకిటి రామ్ రెడ్డి జలకవిరత్న పురస్కారం అందుకున్నారు. ప్రపంచ నీటి వారోత్సవాలు సందర్భంగా తెలంగాణ జలమండలి , గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంయుక్త అధ్వర్యంలో అదివారం బంజరాహిల్స్ మినిష్టర్ క్లబ్ లో నిర్వహించిన జలకవితోత్సహంలో తెలంగాణ జలనిపుణులు వినోదకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రామ్ రెడ్డిని శాలువాతో సన్మానించి మెమొంటో అందించి జలకవిరత్న పురస్కారం ప్రధానం చేశారు. సభాధ్యక్షులు గాంధీ గ్లోబల్ చైర్మెన్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లడుతూ తరిగిపోతున్న నీటినిల్వలపై జలకవితోత్సవం నిర్వహించండం ,ఈ కార్యక్రమంలో వందమంది కవిపుంగవులు పాల్గొని రేపటి తరానికి జలస్ఫూర్తిని కలిగించారని ,రామ్ రెడ్డి గారి పాట స్ఫూర్తిదాయకమని కొనియాడరు.ఈ కార్యక్రమంలో జలమండలి,నీటిపారుదల అధికారులు,ప్రముఖ పాత్రికేయులుపాశం యాదగిరి, గాంది గ్లోబెల్ ప్రతినిధులు గొపాల్,యానాల ప్రభాకర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నరు .ఈ సందర్భముగా వాకిటి రామ్ రెడ్డి ని ,ఆత్మీయ భారతీ సాహిత్య సేవ సంస్థ కార్యవర్గం పాల్గొన్నారు.



వడగండ్లతో నష్టం



నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆదివారం ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్ల వానకు ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన అంకిరెడ్డి మల్లయ్య కు 9 ఎకరాల మామిడి తోటలో మామిడికాయలు నేలపాలయ్యాయి. దానికి తోడు కోటి సైజు అంత రాళ్లు పడడంతో కాయలకు దెబ్బలు తగిలి పాడయ్యాయి. రూ.లక్ష నష్టం వాటిల్లిందని రైతు చెబుతున్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు మామిడి పంటను పరిశీలించి నష్టపోయిన రైతుకు ఆర్థిక సహాయం చేయాలని పలు సంఘాలు అంటున్నాయి. అప్పులు చేసి పంట పండిస్తే నష్టం జరిగిందని రైతు చెబుతున్నాడు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు.

6న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

- సర్పంచ్ ఏదునురి ప్రేమలత మల్లేశం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని అనాజిపురం గ్రామంలో గల ఓలేశ్వరం గుట్ట మీద ఏప్రిల్ 6న జరగబోయే స్వయంభువు శ్రీ లక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణం గూర్చి సంబంధించిన కార్యక్రమాల మీద చర్చించనట్లు గ్రామ సర్పంచ్ ఎదునూరి ప్రేమలత మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో (సిపిఎం నాయకులు) ఎంపీటీసీ గునుగుంట్ల కల్పన శ్రీనివాస్, సిరికొండ శ్రీనివాస్, అందే సత్యనారాయణ, సిరికొండ అశోక్, పిట్టల శ్రీశైలం, మామిడాల శ్రీనివాస్, పిట్టల వెంకటేష్, ఆకుల భిక్షపతి పాల్గొన్నారు.



స్వయం సమృద్ధిలో వెల్లంకికి జిల్లా స్థాయి పురస్కారం



నవతెలంగాణ -రామన్నపేట

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామం స్వయం సమృద్ధి విభాగంలో జిల్లా స్థాయి అవార్డుకు ఎంపిక కావడంతో ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఈ అవార్డును వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి పోలగోని యాదయ్య లకు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ తివారి, పిడి ఉపేందర్ రెడ్డి, ఎంపీపీ జ్యోతి, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

3,4,5తేదీల్లో బీసీల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ - భువనగిరి

బీసీలకు చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రేణుక ఎల్లమ్మ దగ్గర హాలో బీసీ చలో ఢిల్లీ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర కార్యదర్శి కూనూరు నరసింహ గౌడ్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రావుల రాజు మాట్లాడుతూ తక్షణమే మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.. జిల్లా,బీ సి.యువజన ప్రధాన కార్యదర్శి పాకా రమేష్ యాదవ్, విద్యార్థి నాయకులు ఉడతల రమేష్ గౌడ్, కరీం, కో సాని వెంకటేష్ యాదవ్,చంద్రశేఖర్ పాల్గొన్నారు.



చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ- వలిగొండరూరల్

మండలంలోని టేకులసోమారం గ్రామంలో చేగూరి మల్లేశం యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని చేగూరి మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్న తరుణంలో ప్రయాణికులు, ప్రజలు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేఖల బాలరాజు, చేగూరి శంకర్ ,అజయ్ ,పరమేష్ , మోహన్ , నరగొని రాజు , పాపయ్య, మురళి ,బాలక్రిష్ణ ,వినయ్,గణేష్, ఉదయ్ , మల్లేశం యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



పదకొండవ రోజు భూ నిర్వాసితుల ఆందోళన

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండ గ్రామస్తులు రిజర్వాయర్ కట్టపై చేపట్టిన ఆందోళన కార్యక్రమం ఆదివారం పదకొండవ రోజుకు చేరుకుంది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తో పాటు, ఇండ్ల నష్టపరిహారం, భూమి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, మోహన్, దసిరం నాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఉప్పలయ్యకు పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, ప్రముఖ జర్నలిస్ట్ జనం టివి శంకర్ తండ్రి దాసి ఉప్పలయ్య అనారోగ్యం కారణంగా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందిగా , ఐజీసీ కంపెనీ సిఎండి ధ్యానబోయిన సత్యనారాయణ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్యం మెరుగుపడాలని కోరారు.

మార్కెట్ కమిటీ చైర్మెన్ సిద్ధి లింగంకు సన్మానం

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

జనగామ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా బాల్దే సిద్ధి లింగం విజయ ఇటీవల నియమితులవ్వగా ఆలేరు పురపాలక సంఘంలోని బహుదూర్ పేట కురుమ సంఘం నాయకులు, కుర్మా సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఆదివారం వారికి శాలువా, గజ పూలమాలలతో ఘనంగా సన్మానించారు.శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి బహుదూర్పేట అధ్యక్షులు కూల వెంకటేష్, బి ఆర్ ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్, వస్పర్ శ్రీనివాస్, కుల శ్రీనివాస్,కు ల సిద్దులు, వస్పరి బాలయ్య, మహేందర్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి మొదటి బహుమతి దక్కించుకున్న వాడపల్లి

నవతెలంగాణ-దామరచర్ల

జాతీయ పంచాయతీ అవార్డులు- 2023 నల్లగొండ జిల్లా స్థాయిలో దామరచర్ల మండలంలోని వాడపల్లి ప్రథమ స్థానంకు ఎంపికయ్యింది. ఈ సందర్భంగా వాడపల్లి గ్రామ సర్పంచ్ కొందూటి మాధవిసిద్దయ్య, వాడపల్లి గ్రామ కార్యదర్శి మామిడి శేఖర్‌బాబులకు మిర్యాలగూడలో ఆదివారం మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేసి షీల్డ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు అధ్యక్షులు బండా నరేందర్‌రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, దామరచర్ల జెడ్పీటీసీ ఆంగోతు లలిత, దామరచర్ల ఎంపీపీ ధరావత్ నందిని, దామరచర్ల ఎంపీడీవో ఎంవీజీకే మూర్తి పాల్గొన్నారు.

ఉత్తమ సర్పంచికి అవార్డు అందజేత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా ఉత్తమ గ్రామ సర్పంచ్‌గా అవార్డు పొందిన కొండమల్లేపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, గ్రామ కార్యదర్శి వీరబాబులకు ఆదివారం జిల్లా కేంద్రంలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చేతులు మీదుగా అవార్డు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో బాలరాజు రెడ్డిలు, నేనావత్ రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-దేవరకొండ

పేద ప్రజల సంక్షేమానికి, పట్టణ అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణానికి చెందిన 50 మంది పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, హనుమంతు వెంకటేష్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ రహత్ అలీ, వేముల రాజు, మహమ్మద్ రైస్, జయప్రకాష్ నారాయణ, ఇలియాస్, చిత్రం ప్రదీప్, బొడ్డుపల్లి కృష్ణ, విజయ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో మొదటిది డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

నవతెలంగాణ-దేవరకొండ

దేశంలోనే మొట్టమొదటి సార్వత్రిక విశ్వవిద్యాలయం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విద్యాలయమని, ఇది ఎనలేని సేవలందించిందని అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ జాయింట్ డైరెక్టర్, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ నోడల్ ఆఫీసర్ ప్రొఫెసర్ డాక్టర్ బానోతు ధర్మానాయక్ అన్నారు. ఆదివారం స్థానిక ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ విశ్వవిద్యాలయంలో చదివిన ఎందరో విద్యార్థులు వివిధ స్థాయిలలో ఉపాధి, ఉద్యోగాలు పొందినారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.రామరాజు, సబ్జెక్ట్స్ కౌన్సిలర్సు, కేంద్ర జాక్టో ఎస్.పుల్లయ్య, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వాలు

నవతెలంగాణ-కేతపల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని మరిచి ప్రతిపక్ష పార్టీలో నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండేటి మల్లయ్య విమర్శించారు. కేతేపల్లి మండలం గుడివాడ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ యాత్రకు వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేకతీరును వివరించారు. కేంద్ర రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు సంక్షేమాన్ని వదిలి, కక్ష సాధింపులకు పాల్పడుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జరంగి లక్ష్మమ్మ వెంకటనర్సయ్య, గుడివాడ మాజీ సర్పంచ్ షేక్ లతీఫ్, నకిరేకల్ మండల మాజీ అధ్యక్షుడు రాచకొండ లింగయ్య, ఎంపీటీసీ గాజుల ప్రమీల, ప్రభాకర్, గుడివాడ గ్రామశాఖ అధ్యక్షుడు రాచకొండ లింగయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్‌రెడ్డి, బడుగుల శేఖర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల వేణు తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-నల్లగొండరూరల్



సమాచార హక్కు చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ తెలిపారు. ఆదివారం సైదాబాద్‌లో ఏర్పాటు చేసిన సమాచార హక్కు పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని తెలుగు రాష్ట్రాల మాజీ సమాచార హక్కు చీఫ్ కమిషనర్ డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు, సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు, తెలంగాణ హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది డాక్టర్ పాండుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడారు. ఈ విషయాన్ని నల్లగొండలోని సమాచార హక్కు పరిరక్షణ సమితి కార్యాలయం నుండి ఆ సంఘం జాతీయ చైర్మెన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నె బోయిన ఉషారాణి, గుండ్లపల్లి శ్రీనివాస్, వివిధ జిల్లాల కన్వీనర్‌లు, కో ఆర్డినేటర్‌లు వెంకటలక్ష్మి, తాటి శ్రీనివాస్, సంధ్య, గాధం యాదగిరి, ఉమాకాంత్ చింతపల్లి సాధలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ధర్మ భిక్షం పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం

నవతెలంగాణ-నల్లగొండ



నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించిన పాలకులకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన ప్రజల మనిషి తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మ భిక్షం పోరాట స్ఫూర్తి నేటి తరం రాజకీయ నాయకులకు యువతకు ఆదర్శమని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మాజీ పార్లమెంటు సభ్యులు బొమ్మగాని ధర్మ భిక్షం 12వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పూలమాలవేసి నివాళు లర్పించి మాట్లాడారు. దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన మహెూత్తరమైన తెలంగాణ సాయుధ పోరాటానికి ధర్మ భిక్షం కీలక పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకరావు, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, గీతా పనివారల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లాలు, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కైలాస్,శాంతి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య, నేతి యాదగిరి,విశ్వనాధుల లెనిన్ ముండ్ల ముత్యాలు ఎస్.కె మదర్,యూసుఫ్,కౌంసల్య తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, నల్లగొండ జిల్లా మాజీ ఎంపీ ధర్మబిక్షం 12 వర్ధంతిని ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి, గీతా పనివారాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల నిరంజన్‌గౌడ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, సీనియర్ నాయకులు కళ్లెం యాదిరెడ్డి, గౌడ సంఘం నాయకులు కేశవులు గౌడ్, సలువోజు రామలింగాచారీ, కృష్ణయ్యా, వెంకటయ్య, అంజయ్య, యాదయ్య, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : మాజీ పార్లమెంట్ సభ్యులు, సీపీఐ సీనియర్ నాయకులు బొమ్మగాని ధర్మ బిక్షం 12వ వర్ధంతిని ఆదివారం చండూర్ మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మాదగోని నరసింహ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నలపరాజు రామలింగయ్య ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బోడ్డు వెంకటేశ్వర్లు, గీత పనివారాల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గంట రమేష్, గంట నగేష్, బండమీది వెంకన్న, నక్కపోతు ముత్తయ్య,కర్నాటీ వెంకటేశం, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దోటి వెంకన్న, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ మండల కేంద్రంలో...

గట్టుప్పల మండల కేంద్రంలో బొమ్మగాని ధర్మదీక్ష గారి 12వ వర్ధంతిని గౌడ యువజన సంఘం అధ్యక్షుడు పెద్దగోని రాఘవేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి అధ్యక్షుడు మాదగాని సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమగాని మల్లేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యుడు కర్ణాటి అబ్బయ్యగౌడ్, మాదగాని గోపాల్‌గౌడ్, బండారు శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దగోని నరేందర్‌గౌడ్, భీమగాని రవిగౌడ్, భీమగాని అజయ్‌గౌడ్, భీమగాని యాదయ్యగౌడ్ , పెద్దగోని సత్తయ్య పెద్దగోని దశరథ ,బొల్లేపల్లి శివ, మాదగాని వంశీ, బండారు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : మాజీ ఎంపీ, ప్రజల మనిషి, అనునిత్యం పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడిన బొమ్మగాని ధర్మ బిక్షం ఆశయ సాధనకు యువత ముందుండాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పల్లా పర్వత రెడ్డి భవనంలో ధర్మ బిక్షం 12వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జూలూరు వెంకట్ రాములు, రంగారెడ్డి, బెజవాడ లక్ష్మయ్య, ఎండీ.వహాబ్, లాలయ్య, కృష్ణయ్య, మల్లయ్య, బుచ్చయ్య, వెంకటయ్య, జకీర్, శ్రీరామదాసు బ్రహ్మాచారి, ప్రభాకర్, మధు, తదితరులు పాల్గొన్నారు. చంద్రన్న భవనంలో ధర్మాభిక్షం చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మారుపాకుల అరుణ సురేష్ గౌడ్ ,హనుమంతు వెంకటేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, చింతపల్లి పుల్లయ్య, వేముల రాజు, అభిరినేని గోపాలరావు ,బొడ్డుపల్లి కృష్ణ ,జయరాములు, రాములు గౌడ్ ,హనుమంతు శ్రీనివాస్ గౌడ్, వెంకటయ్య ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలపై అవగాహన

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలం కేంద్రంలో ప్రజా స్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నల్లగొండ జిల్లా బాధ్యులు బాణాల రామలింగారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గ్రామసభలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర బాధ్యులు ఆనంద్‌రామ్ హాజరై మాట్లాడారు. ప్రజలు గ్రామ సభలలో ఎక్కువగా పాల్గొని నిర్ణయాలు తీసుకొని గ్రామ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. గ్రామసభలపై పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక కన్వీనర్ రామచంద్రయ్య, కొండయ్యాయ, అమృతారెడ్డి, కృష్ణారెడ్డిడి, వెంకన్నన, రామకృష్ణణ, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల్లో సహకారం అందించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో త్వరలో ప్రారంభం కానున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా పనులకు స్థానిక దుకాణాల యజమానులు సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. ఆదివారం ఉదయం కాలినడకన పలు వార్డులలో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తనని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బోసపాటి విష్ణుమూర్తి, పసునూరి శ్రీనివాస్, నడింపల్లి మహేష్, వెంకట్ పాల్గొన్నారు.

నీరా ఫ్యాక్టరీని పెట్టి కార్మికులను ఆదుకోవాలి

మిర్యాలగూడ : నీరా ఫ్యాక్టరీని పెట్టి గీత కార్మికులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, గీత పని వాళ్ళ సంఘం జిల్లా నాయకులు రాయికింది సైదులు అన్నారు. మిర్యాలగూడ మండలంలోని యాద్గారిపల్లి గ్రామంలో గీతా పనివారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మాజీ ఎంపీ బొమ్మ ధర్మ బిక్షం 12వ వర్ధంతిని తాళ్ల వనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీత పని వాళ్ళ సంఘం గ్రామ అధ్యక్షులు గువ్వల అంజయ్య, గీత కార్మికులు గువ్వల మట్టయ్య, నక్క సైదులు, గువ్వల రామలింగం, నక్క లింగయ్య, గువ్వల మహేష్, బంటు మహేష్, రాములు, అప్పన బోయిన అశోక్, వెంకటయ్య, వెంకట నర్సు బాబు పాల్గొన్నారు.

ఏప్రిల్ 8న బీసీ జర్నలిస్టుల సమావేశం

నల్లగొండ : తెలంగాణ రాష్ట్రంలో బీసీ జర్నలిస్టులను సంఘటితం చేసి, అందరినీ ఐక్యం చేయడమే లక్ష్యంగా బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 8న హైదరాబాద్‌లో భారీ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు బీసీ సమాజ్ జర్నలిస్టుల రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సంగెం సూర్యారావు తెలిపారు. నల్లగొండ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ మహాసమ్మేళనానికి రాష్ట్రంలోని బీసీ జర్నలిస్టులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వాస్తవ్యులు, అంతర్జాతీయ పాత్రికేయ ప్రముఖులు ఎస్.వెంకట్ నారాయణ, తమిళనాడు పెరియార్ బీసీ ఉద్యమ నేత వీరమని, తదితర ప్రముఖులు ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ నేతలు జాజాల కృష్ణ, నాగ పరిమళ, కట్ల సైదులు, దేశ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, లక్ష్మయ్య, రాము, అంజయ్య లింగస్వామి, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ

- ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-వేములపల్లి

ప్రజాస్వామ్యాన్ని బీజేపీ బ్రస్టు పట్టిస్తుందని ఎంపీ ఎన్.ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఆమనగల్ గ్రామం నుండి హాత్ సే హాత్ జోడో యాత్రను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యంలోనే మాయనీ మచ్చగా మిగిలిపోతుందన్నారు. ఐదు సంవత్సరాల క్రితం కర్ణాటకలో జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకొని ఇటీవల కాలంలో గుజరాత్‌లో కేసు నమోదు చేసి శిక్ష ఖరారు చేయడం దారుణమన్నారు. ఇలాంటి కేసులు ఎన్ని నమోదు చేసిన కాంగ్రెస్ పార్టీ భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నియంత పాలన చేపడుతున్నాయని ఆరోపించారు. పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎంతమంది రావులు వచ్చిన బీఎల్ఆర్ బ్రదర్స్ విజయాన్ని ఆపలేరన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టే యాత్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ చిరుమరి కృష్ణయ్య, ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, మండల పార్టీ అధ్యక్షులు మాలి కాంతారెడ్డి, మాడుగులపల్లి జెడ్పిటిసి పుల్లెంల సైదులు, సర్పంచి వల్లంపట్ల రఘున్స్ ప్రవీణ్, డీసీసీ ఉపాధ్యక్షులు రావు ఎల్లారెడ్డి, రేగటి రవీందర్‌రెడ్డి, పల్ల వీరయ్య, పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి, బంటు చొక్కాగౌడ్, బంటు మాధవరెడ్డి, భారీ పాండు, పేరెల్లి నగేష్, కొమ్మనబోయిన ఆంజనేయులు పాల్గొన్నారు.